THE ANDHRA PATRIKA, MADRAS.

సకలార్థ సహకార సంఘములు
నిర్మాణము, నిర్వహణము ఏట్లు?
రచయిత: శ్రీ నరసింహదేవర సత్యనారాయణ
వెల 5/- రూపాయలు:
కలయుచారు: ఆలమూరు లో-ఆపరేటివు యూరలుబ్యాంకు,
ఆలమూరు, తూర్పుగోదావరిజిల్లా.

ఆంధ్రపత్రిక

త్వరలో... ఆంధ్ర, సీడెడ్, నైజాం లలో
శ్రీ సాహసము
విజయవంతముగా ప్రదర్శింపబడుచున్నది

Regd. No. M, 1118 సంపుటం 38. సంచిక 141 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO. బుధవారం 22-8-1951 వెల 1 అణా, హోల్ 0-1-2.

జులై ఆఖరున దేశంలో 15 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే నిల్వ

'కాశ్మీర్ సమస్యపై అజ్జాం పాషా మధ్యవర్తిత్వ వార్త అసత్యం'

తాను ఏవిధమైన ప్రయత్నం చేయడం లేదని అరబ్‌లీగ్ కార్యదర్శి స్పష్టీకరణ

కైరో, ఆగస్టు 20: కాశ్మీర్ వివాదంలో ఇండియా-పాకిస్తాన్లకు మధ్య మధ్యవర్తిత్వం నెరపాలని తాను ఎట్టి ప్రయత్నంగాని చేసివుండలేదని అరబ్‌లీగు కార్యదర్శి అజ్జాం పాషా ఈ వేళ యిక్కడి విలేకరులకు చెప్పారు. కాశ్మీర్ సమస్యపరిష్కారానికి అజ్జాం పాషా పూనుకొన్నాడని న్యూయార్కులో ఈ మధ్య పాలస్తీనా ప్రతినిధి ఒక ప్రకటన చేశారు. కాశ్మీర్ వివాదంలో మధ్యవర్తిత్వం నెరపడానికి అరబ్ ప్రతినిధివర్గాన్ని ఒకదానిని ఇండియా-పాకిస్తాన్లకు పంపడం విషయమై అరబ్ దేశాల రాజధానులలో సంప్రతింపులు జరుగుతున్నాయన్ని, ఈ ప్రతినిధి వర్గంలో ఒక అరబ్‌లీగు ఉద్యోగి కూడా వెళ్లవచ్చునని, ఈజిప్టు పత్రిక అల్ మిస్రీ నిన్నటిరోజున ప్రకటించింది. అల్ మిస్రీ ప్రకటించిన వార్తలో యింకా ఈ క్రింది విషయాలు కూడా ఉన్నాయి.—ఇరాన్, సిరియా రెండు వ్యవస్థాపక రాష్ట్రాలు ఈ కాశ్మీర్ వివాదమును పురస్కరించుకొని చాలా ఆందోళన పడుతున్నాయి. పిరంతా ఈ సమస్యను త్వరలో త్వరగా పరిష్కరించవలసిన అవసరంఉన్నదని అభిప్రాయ పడుతున్నారు." అయితే ఈ వార్త అధికారికత్వం ఇంతవరకు ధ్రువపడలేదు. పైగా తెలిసినంతలో ఇది కేవలం విరాధారమనే అర్థం అవుతున్నది.

ఈజిప్టులోని భారతీయ రాయబారి ఆనర్ ఆర్.పి. ఇలా చెప్పారు: "ఈ సమస్య కేవలం ఇండియా మరియు అరబ్ దేశాల రాజధానులన్నీ తిరిగివచ్చారు; కాని ఏ అరబ్ ప్రభుత్వంగాని ఈ కాశ్మీర్ వ్యవహారం వాదనగర ఎత్తలేదు; అంతేకాదు అధికారికత్వంగాని అధికార రీత్యాగాని ఈ విషయమై మాకు ఎవ్వరూ ఎలాంటి ప్రతిపాదనలు చెయ్యలేదు. అజ్జాంపాషాను కూడా ఇటీవల అనేక పర్యాయాలు కలుసుకున్నాను. కాని మా ఇద్దరి మధ్య ఈ మధ్యవర్తిత్వ ప్రస్తావన ఎన్నడూ రాలేదు.

ఇండియా-పాకిస్తాన్ ఈ ఉభయ దేశాల శ్రేయస్సును అభిలషించేవాడు కావటం చేత ఈ కాశ్మీరుసమస్య పూడుకుపోయేదిగా పరిష్కరించాలని అయన కాంక్షిస్తున్నాడు; ఇంతకు మించి అయన ఎట్టి ప్రతిపాదన చేసివుండలేదు." అని భారతీయ రాయబారి స్పష్టంచేశాడు. పాకిస్తాన్ రాయబారికూడా ఇదే ధోరణిలో మాట్లాడాడు. తనకు తెలిసినంతలో కాశ్మీర్ సమస్యనుగూర్చి అరబ్‌లీగు ఎన్నడూ చర్చించలేదనీ, అజ్జాంపాషా మధ్యవర్తిత్వ ప్రతిపాదన మాటకూడా నిజం కాదనీ అయన అన్నాడు. అరబ్‌లీగు కార్యదర్శి అజ్జాంపాషా ఈ పదమాటలను పురస్కరించుకొని నే దీనిగురించి ఒక ప్రకటన చేశాడు.:—

"నిజానికి ఇండియాకు పాకిస్తానుకు మధ్యనున్న ఈ తగాదాలో ప్రాచ్య దేశాలే మధ్యవర్తిత్వం వహించడం ఉచితమని నేను అభిప్రాయ పడుతున్నప్పటికీ, అట్టి ప్రతిపాదన ఏదీ నేను చేసివుండలేదు.

అరబ్‌లీగులో ఏ దేశంగాని, ఇండియా పాకిస్తాన్లుగాని ఈ వివాదాలలో మధ్యవర్తిత్వం వహించవలసిందని అర్థించనూలేదు.

ఇండియా-పాకిస్తానులు ఉభయులూ అరబ్ దేశాలకు మిత్రులు. కాశ్మీర్ సమస్యను పరిష్కరించడంలో చేతనైనంతవరకు తోడ్పడాలని నేను కోరుకున్నాము. కాని ఆ తోడ్పడడం ఎలాగో మాకు తోచడంలేదు.

పాకిస్తాన్ మీద దురాక్రమణకు దిగాలనే ఉద్దేశ్యం ఇండియాకు ఎన్నడూ లేదని మా దృఢవిశ్వాసం. ప్రాచ్య దేశాల పురాతన సంప్రదాయాలకు అనుగుణంగా ఇండియా పాకిస్తాన్ల సంబంధాలు త్వరలోనే చక్కబడి మైత్రి సామరస్యాలు తిరిగి నెలకొనగలవని ఆశిస్తున్నాను

ఇండియాయెడ అరబ్‌రాజ్యాల గౌరవం

న్యూఢిల్లీ, ఆగస్టు 20: "భారతదేశం పెట్టుకొన్న లక్ష్యాలయెడ, గాంధీజీ నెహ్రూలయెడ ఈజిప్టు ప్రజలకు అపారమైన గౌరవాదరాలున్నాయి. ఈ భక్తి గౌరవాలలో ఈజిప్టు ప్రజలలో అధికసంఖ్యాకులు కాశ్మీర్ విషయంలో సంపూర్ణ తాటస్థ్యం వహిస్తున్నారు." అని అరబ్ లీగు కార్యదర్శి అజ్జాంపాషా కైరోలోని భారతీయ రాయబారితో చెప్పినట్లు అధికారికత్వా తెలియవచ్చింది.

కిందటి వారంలో భారతీయ రాయబారి అలెగ్జాండ్రియాకు వెళ్లివస్తూ అజ్జాంపాషా ఈ భావాన్ని వెలిబుచ్చాడట. ఇదే అభిప్రాయాన్ని లెబనాన్ అధ్యక్షుడు, లెబనాన్ విదేశాంగ మంత్రి, జోర్డాన్ విదేశాంగ మంత్రి, సిరియా ప్రధానికూడా వెల్లడించినట్లు తెలుస్తున్నది.

ఇరానీలో కూడా భారతదేశం అంటే ఇంతటి గౌరవాదరాలూ ఉన్నాయి. అరబ్ రాజ్యాలు పాకిస్తాన్‌కు మిలిటరీ సహాయం చేయడానికి విముఖత చూపినని జోర్డాన్ రాజప్రతినిధివుండగా ఒక పదింటి బయలుదేరింది; అబ్దుల్లా ఆ పదింటిని విన్నప్పుడు ఇదంతా ఏదో పిచ్చివాని ప్రేలాపనగా కన్పిస్తున్నదని అభిప్రాయపడ్డారు.

దిటిన్యూల విడుదల

మదరాసు, ఆగస్టు 20: తూర్పు గోదావరి జిల్లా దిటిన్యూ దా॥ నెల్లి కాని రామారావు, కృష్ణాజిల్లా దిటిన్యూ గుర్రం సుబ్బరాంగార్లను విడుదల చేయాలని ప్రభుత్వం వారు ఉత్తర్వు చేశారు.

జిల్లా కాంగ్రెసు కార్యవర్గాల ఎన్నిక విధానం

ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి ప్రకటన

విజయవాడ, ఆగస్టు 21. వచ్చేనెల 5వ తేదీన కార్యవర్గములు ఎన్నికకు నిమిత్తం పరిశీలకులు కొన్ని విధి జిల్లాల కాంగ్రెసు సంఘాలు, విశాఖపట్నంలో ప్రదేశ్ కాంగ్రెసు అమోదించిపట్టి, అ. భా. కాంగ్రెసు అంగీకారం పొందిపట్టి, నియమావళి ప్రకారం, అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి, సభ్యులు కార్యదర్శులును ఎన్నుకోవలెనని, ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి అల్లూరి సత్యనారాయణరాజుగారు తెలుపుతున్నారు.

కార్యవర్గములో 7గురికి తగ్గకుండా 15 మందికి మించకుండా సభ్యులుండాలనికూడా సత్యనారాయణరాజుగారు తెలుపుతున్నారు.

భార్యాభర్తల తగవు లాటకు హరిజనవాడ ఆహుతి

రాయచోటి, ఆగస్టు 20: ఈ గ్రామంలో ఒకయింట భార్యాభర్తల తగవులాట అగ్నిప్రమాదంగా పరిణమించి, హరిజనవాడలో 20 యిండ్లు ఆహుతికొన్నది. ఇందుకు సంబంధించిన వివరాలింకా తెలియరాలేదు ఈసందర్భంలో పోలీసువారు ఒక హరిజనుణ్ణి అరెస్టుచేశారు. దర్యాప్తు జరుగుతున్నది.

పార్లమెంటులో ఆహార డిప్యూటీమంత్రి ప్రకటన

గత ఏడు మాసాలలో 40 లక్షల టన్నులకుగాను 27 లక్షల టన్నులు మాత్రమే ధాన్య సేకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 21: మొన్న జులై 28 వ తేదీ నాటికి దేశంలో అన్ని రాష్ట్రప్రభుత్వాల వద్దా చేర్చి 15,20,400 టన్నుల ధాన్యం నిలవవున్నదనీ, జులై ఆఖరు వరకూ విదేశాలనుంచి 26 లక్షల 30 వేలటన్నుల ధాన్యం దిగుమతి అయిందనీ కేంద్ర ఆహారశాఖ డిప్యూటిమంత్రి తిరుమలరావుగారు నేడు పార్లమెంటులో ఒక ప్రశ్నకు సమాధానంఇస్తూ చెప్పారు. 1951, జనవరి 1 మొదలు జులై 28 వ తేదీవరకూ రాష్ట్రప్రభుత్వాలు 40 లక్షల 30 వేల 90 టన్నుల ధాన్యం సేకరించవలసివుండగా, 27,31,812టన్నుల సేకరణమాత్రమే జరిగిందన్నారు

శ్రీ ఆర్.గా. విధ్వేషపిన ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ, రాష్ట్రాలలో ధాన్యాల నిల్వల వైపాన్ని పార్లమెంటుకు తెలియ చెప్పారు.

జులై పామాంతం వాటికి విదేశాల నుంచి సుమారు 2608 లక్షల టన్నుల ఆహారధాన్యాలు బట్వాడా అయినవన్నాయి. దేశంలోకి అంతానికి మరో 27 లక్షల టన్నులు దిగుమతి అయ్యే పాడకాళం కన్పిస్తున్నది.

ఈసంవత్సరం మేలో రష్యాతో కాంట్రాక్టు, జర్మనీతో ఒక కాంట్రాక్టు వ్రాసుకున్నాం. రష్యా లక్ష మెట్రిక్ టన్నుల గోధుమలను మనకు అమ్ముతుంది. బర్మాదగ్గర 3 లక్షల 40 వేల టన్నులబియ్యం కొనడానికి అంగీకరించాం.

రాజస్థానం, సౌరాష్ట్రం, బొంబాయి, పంజాబు, అజ్మీర్, వ. పాటియాలా యూనియన్, హైదరాబాదు, మధ్యప్రదేశ్, వింధ్యప్రదేశ్, మధ్యభారత్, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, ఒరిస్సా, ప. బెంగాలులో మిడతల తిండాలదాడులు జరిగిన 3 నెలలు గాను ఎక్కువ అయినట్లు డిప్యూటి ఆహార మంత్రి మరో ప్రశ్నకు సమాధానం ఇస్తూ దేశంలో 856 బిగారాలలో రేషనింగు పద్ధతి అమలు జరుగుతున్నదని ఆయన అన్నారు.

1951 లో 4080090 టన్నుల ఆహారధాన్యం సంగ్రహింప బడాలని ప్రభుత్వం ఒక లక్ష్యాన్ని ప్రకటించివుంది. అయితే ఇంతవరకు 2731812 టన్నుల ఆహార ధాన్యాలు సంగ్రహింపబడినట్లు శ్రీ తిరుమలరావు పార్లమెంటులో వివరించారు.

పాకిస్తాన్ జనపనార, బియ్యం సరఫరా

ఒప్పందం ప్రకారం జరగడం లేదని మెహతాబ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 20: పాకిస్తాన్-భారతదేశ వాణిజ్య ఒప్పందమును అనుసరించి పాకిస్తాన్ భారతదేశానికి ఆహారధాన్యాలు, జనపనార సప్లయి చేయ లేదని పార్లమెంటులో నేడు వాణిజ్యశాఖమంత్రి శ్రీ హరికృష్ణ మెహతాబ్ గారు ప్రకటించారు.

"జూన్ అంతంలోపుగా పాకిస్తాను 10 లక్షల చేళ్ల జనపనార మనకు సప్లయి చేయాల్సివుండెను. కాని 5,35,168 చేట్లుమాత్రమే సప్లయి చేసింది. జూలైమాసంలో పాకిస్తాను 1,75,470 చేళ్ల జనపనార మాత్రమే ఎగుమతి చేసింది. 1951 సం॥ జూలై 1 1952 సం॥ జూన్ 30 మధ్యకాలంలో ఆదనంగా 28 లక్షల చేళ్ల జనపనారను సప్లయి చేయడానికిగూడ పాకిస్తాను ఒప్పుకుంది. మూడవక్షేత్రి మించిన కారణాలవల్ల సప్లయి ఆలస్యమవుతున్నదని పాకిస్తాన్ తెలిపింది. 1951 సం॥ము జూన్ అంతంలోపుగా మా. పాకిస్తానునుండి 40 వేల టన్నుల బియ్యము గోధుమలు మనకు సరఫరా కావలసివుండెను. కాని 1951 సం॥ జూలై అంతంవరకు 19,000 టన్నులు మాత్రమే వారు ఎగుమతి చేశారు. ఉభయుల సమ్మతిం దెలియికాలము పెట్టేందుకు 30 వారాలు పెంచబడింది' అని శ్రీ హరి కృష్ణ మెహతాబ్ గారు చెప్పారు.

కాంగ్రెస్ పై నెహ్రూ నాయకత్వం

హరికృష్ణమెహతాబ్ అభిప్రాయాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 20: కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక మంత్రి హరికృష్ణ మెహతాబ్ గారు నేడొక ప్రకటనలో ఇలా అన్నారు: "కాంగ్రెసు పద్ధతులలో మార్పు అవసరమైనదని నాకు తోచినదే నెహ్రూ గారి నాయకత్వాన పనిచేయగలిగి నట్లయితే అవసరమైన మార్పు తీసుకుంటే కాగలదనుంది. ప్రస్తుతం ప్రజలతో ఎక్కువ సంబంధం గలవాడూ, దేశీయ సమస్యలను ముఖాముఖిగా గ్రహించిన వాడు నెహ్రూయే.

నెహ్రూ పలహా మేరకు కాంగ్రెసు పడవడానికి నిలుపడ వలెనంటే దాని కార్యవర్గం ఎన్నికలో నెహ్రూ అమోదం చాలా అవసరం.

ఇంకొకరి పలహాను తాను పాటించడం తన ప్రతిష్ఠకు భంగకరమని కాంగ్రెసు అధ్యక్షుడు తలపడం తగదు. పైపెచ్చు, సంస్థలోకెల్లా మహాకొప్పపలుకు పడికలవారి పలహా తీసుకోవడం తన విధిగానూ, తన స్వధర్మంగానూ ఆయన గ్రహించాలి.

కాంగ్రెసు కార్యవర్గం నుండి, కేంద్ర ఎన్నికల సంఘంనుండి పండిట్ నెహ్రూ రాజీనామా యివ్వడం దేశాన్ని మాకీ కాంగ్రెసు గోతులవాటికి తీసుకొని వెళ్లినట్లయి దని మెహతాబ్ అన్నారు. 'గోడ ఎక్కాడ' అనే పుస్తకాన్ని మాకీ కాంగ్రెసుకు కొన్నిగోతుల మందు మెహతాబ్ ప్రకటించారు. ఎన్నికల విషయంలో నెహ్రూకు సంపూర్ణాధికారం ఉండాలని, నామినేషన్ పద్ధతి సంపూర్ణంగా మారవలెనని అందులో ఆయన సూచించి యున్నారు.

"నెహ్రూ రాజీనామాను అంగీకరించి తిప్పిరిగామంగా ఏర్పడే పరిణామాలను ఎదుర్కోవాలని కొందరి అభిప్రాయం. కాని అట్టిదైన్య జరపటంవల్ల కాంగ్రెసు సంస్థ తన బలాన్ని కోల్పోవటమే కాక రాబోయే ఎన్నికలలో కూడ అపజయం పొందగలదని నా దృఢవిశ్వాసం. అందువల్ల యీ విధానాన్ని మనరించడానికి కాంగ్రెసు వాదులు కాని, దేశంలోని ప్రజలు గాని అంగీకరించలేరు" అని మెహతాబ్ అన్నారు.

కేసాంగు తటస్థ ప్రాంతంలో తుపాకి కాల్పులు

టోకియో, ఆగస్టు 21: కేసాంగు సంధానాలలో పాల్గొంటున్న సమితి ప్రతినిధి వర్గనాయకుడు వైస్ అడ్మిరల్ జాయ్ తోకియోలో ప్రధాన కమ్యూనిస్టు ప్రతినిధి జనరల్ నామ్‌ఇర్‌కు ఒక సందేశం పంపాడు. కేసాంగు ప్రాంతంలో జరిగిన తుపాకి కాల్పుల సంఘటన పరిశోధించగా కమ్యూనిస్టుల ఆరోపణలు నిరాధారమైనవని ఋజువు అయినట్లు అడ్మిరల్ జాయ్ తన సందేశంలో తెలియపరిచాడు.

ఆ సందేశంలో, ఈక్రింది విధంగా ఉన్నట్లు సమితి కేంద్ర కార్యాలయం ప్రకటించి చిన్నది:— "ఆగస్టు 19వ మీదు కాసేపు సంధానం చేరినది. తుపాకి కాల్పుల సంఘటన పరిశోధన పూర్తయైన తరువాత వివరంగా సమగ్రధాన సంపదం జరుగుతుంది. కాని, ప్రాథమిక పరిశోధన ఫలితంగా మీ ఆరోపణలు పరిహాయవని కనుగొనబడినవి." కేసాంగ్ తటస్థ ప్రాంతంలో జరిగిన తుపాకి కాల్పుల సంఘటనకు సమితి పంటనే బాధ్యతకలదైన సంబంధమేనని జనరల్ నామ్‌ఇర్ నిన్న కోరాడు. ఆ తుపాకి కాల్పుల ఫలితంగా కమ్యూనిస్టు ప్లాటూన్ కమాండర్ యాంగ్-చింగ్ హిపియాంగు హతుడైనాడు. మరొక సైనికునికి తీవ్రమైన గాయాలు తగిలినవి.

వెనుకబడిన దేశాలలో విదేశీయ పెట్టుబడులు

దేశీయ పెట్టుబడులతో సమాన ప్రతిపత్తి అసంభవమని భారత ప్రతినిధి వాదన

జనీవా, ఆగస్టు 20: "విదేశాల నుండి పెట్టుబడులను ఆకర్షించే నిమిత్తం వెనుకపడినదేశాలు, వాటిని దేశంలోని పెట్టుబడులతో సమానంగా పరిగణించాలనే సిద్ధాంతాన్ని ఇండియా అంగీకరించదు. దానిని అంగీకరించి పట్టయితే వెనుకపడిన దేశాలు కార్యతంగా వెనుకపడే ఉండవలసిన పరిస్థితి ఏర్పడుతుంది" అని భారత ప్రతినిధి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు ప్రకటించారు

విదేశాలనుండి పెట్టుబడులు ఆకర్షించడానికి వెనుకపడినదేశాలు అనుసరించవలసిన పద్ధతులు వివరిస్తూ ఆర్థిక ఉపసంఘం ప్రతిపాదించిన తీర్మానంపై సమితి ఆర్థిక సాంఘిక మండలి చర్చలు జరుగుతున్నది. ఆ చర్చలలో పాల్గొంటూ కృష్ణమాచారిగారు పైవిధముగా చెప్పారు.

వెనుకపడినదేశాలు విదేశాల పెట్టుబడులపట్ల ఎట్టి వివక్షత చూపకూడదని అమెరికా ప్రతినిధి ఇనిడోర్ బ్యూలిక్ చెప్పారు.

విదేశీయసంస్థలు వెనుకపడిన దేశాలలో పెట్టుబడులు పెట్టే సందర్భాలలో ఆదేశాలలోని వారికే నియమించి మూతన పద్ధతులలో వారికి శిక్షణ ఇవ్వాలంటూ పాకిస్తాన్ ప్రతినిధి సర్దార్ బహదూర్ ఖాన్ ఒక పతరణ తీర్మానం ప్రతిపాదించారు. దానిని భారతప్రతినిధి బలపరిచారు. విదేశీయ సంస్థలు దేశాంగ వ్యవహారాలలోకాని, ప్రభుత్వ విధానాలలో కాని జోక్యం చేసుకోకుండా చేయడానికి తగిన కట్టుబాట్లు చేసుకునే కూర్చు వెనుకపడిన దేశాలకు ఉండాలని కూడా పాకిస్తాన్ ప్రతినిధి సూచించారు.

శ్రీకృష్ణమాచారి తన ప్రసంగంలో ఇంకా ఇలా చెప్పారు: "విదేశీయులు కార్యతంగా వెనుకపడిన దేశాలలో ఉండడానికి అవకాశం కల్పించకూడదు. ఈపరిస్థితులు దృష్ట్యా తిమిత్రమంకాపాడు కొనడానికి వెనుకబడిన దేశాలు కొన్ని నిర్బంధాలు విధించవలసిన అవసరత ఉన్నది. అంతేకాక దేశంలోని పెట్టుబడులకుగాను కొన్ని పరిశ్రమలను కేటాయించుకొనవలసి వస్తుంది కూడా. అందువల్ల తమకు లాభకరమైన పరతులపై వెనుకపడినదేశాలలో పెట్టుబడులు పెట్టడానికి ఇతరదేశాలు సమ్మతించకపోవటం అమెరికా ప్రతినిధి చేసిన సూచన సమంజసమైనది కాదు"

భారత ప్రతినిధిసూచనలపట్ల కెనడా ప్రతినిధి తన్‌లీసేజ్ హర్షం వెలిబుచ్చారు.

ఈఏడాదికి కేంద్రరాష్ట్రప్రభుత్వాల ఆదాయం అంచనా

758 కోట్లు అని రిజర్వుబ్యాంకు సమీక్ష

బొంబాయి, ఆగస్టు 21: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల (రాజస్థాన్ మినహా) అందనా ఆదాయం ఈ సంవత్సరం (1951-52) 758 కోట్లని, ఖర్చు 786 కోట్లని, లోటే లేదని వృద్ధి 28 కోట్లని రిజర్వు బ్యాంకు దేశం ఆర్థిక స్వరూప సమీక్షా సమీక్షచేస్తూ జారీచేసిన ఒక నివేదికలో తెల్లడి చేసింది.

వైశ్యాలతోకూడా కలుపుకునిసర్వ రక్షణ వ్యవహారాలక్రింద అవుతున్న ఖర్చు 810 కోట్లు. పారిశ్రామిక ప్రయోజనాలకుగాను పెరుగుతున్న ఖర్చు 180 కోట్లు. పెట్టుబడి వ్యవహారాలక్రింద అవుతున్నది 318 కోట్లు.

భారత ప్రభుత్వం ప్రజల దగ్గర నుంచి తీసుకున్న ఋణం నిరుటి కన్నా 154 కోట్లు పెరిగింది. అంటే ఇప్పుడు 2089 కోట్లుగా వుంది. వృద్ధి ఋణాలు 48 కోట్ల 57 లక్షలు పెరిగాయి. అంటే ఇప్పుడు అవి 2562 కోట్లుగా వున్నాయి భారతప్రభుత్వం మొత్తం చేసిన స్థిరఋణం 1488 కోట్లు.

1950 ఇండియాకు గడ్డు సంవత్సరంగా పరిణమించింది. కొరియా యుద్ధంలో ద్రవ్యోల్బణ శక్తులకు ప్రోత్సాహం లభించింది. పైపెట్టి కోత్పాతాలు అర్థ్య ఆహార సమస్యను క్లిష్టతరం చేసాయి. ఇండియా పాకిస్తాన్‌లమధ్య వర్తకం స్థగించింది. ప్రత్తి, జనపనార మొదలైన దుడి పదార్థాలు కరువైపోయినాయి. ఈ విధంగా 1950 తన ప్రభావాన్ని వెలిగించింది.

పారిశ్రామిక వస్తూత్పత్తి 1949 స్థాయిలోనే దాదాపుగా వుంటూ వస్తున్నది. కార్మికులలో సంబంధాలు నిరాటంకాన్నా ఈయేడు బాగుపడ్డాయి. అయితే బొంబాయి బట్టలమిల్లుల పనివారల సమ్మె తూలంగా అప్పుడు బట్టలధరలు కొద్దిగా పెరిగాయి. 1951 మార్చినాటికి అన్ని వస్తువులధరలు పెరిగి శేఖర స్థానాన్ని అందుకున్నాయి.

పూనా సమీపంలో విమాన ప్రమాదం: 11 మంది మరణం

బొంబాయి, ఆగస్టు 21: భారత విమాన దళానికి చెందిన ఒక విమానము గతరాత్రి పూనా సమీపమున కూలి దానిలోవున్న 11 మంది మరణించారని యిక్కడికి చేరు వార్త వచ్చింది. వివరాలింకా తెలియలేదు. మరణించిన వారిలో ఆరుగురు భారత విమాన దళానికి చెందిన అధికారులని తెలుస్తున్నది. గతరాత్రి 8-45కు ఈ ప్రమాదం పూనా విమానాశ్రయానికి రెండుమైళ్ల దూరంలో జరిగింది. ఈ ప్రమాదానికి కారణమేమో యింకా తెలియలేదు.

భారతప్రభుత్వ ఋణం

న్యూఢిల్లీ, ఆగస్టు 21: భారతప్రభుత్వం విన్నవించిన ఋణంలో మొత్తం 50 కోట 80 లక్షల రూపాయలు వసూలైనవి.

ఇప్పుడు! భోజనమయిన తక్షణమే దంతములను శుభ్రముచేసిన దంతశాస్త్రముననుసరించి
కాల్గేట్ డెంటల్ క్రీము దంతక్షయమును పూర్తిగా ఆపును

అంతేగాక దంతశాస్త్ర ప్రమాణములలో తెల్పిన విధముగా, దంతక్షయమును తదితర మార్గముల కంటే ఎక్కువ బాగా నిరోధించును.

గొప్పనైన అమెరికాలోని ఐదు యూనివర్సిటీలలో జరిపిన పరిశోధనల వలన భోజనానంతరము కాల్గేట్ డెంటల్ క్రీమును వాడిన పద్ధతియే దంతక్షయమును మిక్కిలి బాగా ఆపట్లు తెలియుచున్నది. ఆరోగ్యమును కాపాడుటకు తెలిసినగృహ చికిత్సలన్నింటికంటే ఇదే ఎక్కువ మంది!

ఆపును, రెండు సంవత్సరముల పరిశోధనల వలన కాల్గేట్ ఎక్కువ మందికి ఎక్కువగా దంతక్షయమును ఆపట్లు తెలియుచున్నది. దంతశాస్త్ర చరిత్రలో ఇది అపూర్వమైన విషయము! తదితర డెంటల్ క్రీము లేవియు ఇట్టి ఫలితములనిచ్చినట్లు రుజువులేదు ఏదంతధావనపు గురించి యీ తత్త్వము గుణములు ప్రచురింప బడియుండలేదు!

దంతములు శుభ్రముచేయునప్పుడే
✔దుర్వాసననుగూడా పోవుటకు
✔కాల్గేట్ డెంటల్ క్రీమును వాడి
✔దంతక్షయము ఆపుటకు
సహాయపడును

DC/13

వాడకుండగనే బట్టలను తెల్లగాను ప్రకాశవంతముగాను ఉ...

B 149 X38 TL

ప్రకటన

మచిలీపట్టణం మునిసిపాలిటీ

డాక్టరు పట్టాభి మునిసిపల్ హైస్కూలు లోని శ్రీ యస్. జగన్నాథరావు, డాక్టర్ వి. ఆదిలోలరావుగార్ల బ్లాకులలో నూతనంగా తయారయిన కొట్లయొక్క యున్నూ, శ్రీ వెదుకువాడ సంకట బరసింహం గారి బ్లాకులోని 68 లగాయితు 72 వరకున్నూ, 74 నుండి 78 వరకున్నూ గల కొట్లయొక్క అక్రమ 51 హక్కు సుత్త ది 8-1-1951 నేదీన కృష్ణా డిస్ట్రిక్టు గజెట్ లో, లోగడ ప్రచురింపబడిన పరతులు ననుసరించి కమీషనర్ గారిచే మ్యునిసిపల్ కౌన్సిలు హాలు నందు ది 29-8-1951 నేదీ ఉదయం 8-30 ఘంటల లగాయితు బహిరంగముగా వేలం ప్రారంభింపబడును. అవసరమైనచో సదరు వేలము తిరుపరి దినములయందు కూడా జరుపబడును. సత్త పరతులు దరఖాస్తు పైయివ్వబడును.

మహమ్మద్ బషీర్ అహమద్, కమీషనరు.

1950 మద్రాసు సిటీ ఇంప్రూవుమెంటు ట్రస్టు అక్టు సెక్షన్ 51 (3) క్రింద నోటీసు

క్రిందు మూలమున తెలియపరచునదేమనగా, దిగువ షెడ్యూలులో వివరించిన స్థిరాస్తులు ట్రస్టీలబోర్డు వారిచే 26-6-51 నేదీన జరిగిన మీటింగులో ఆమోదపరి ఆమోదించిన విధముగ అక్టు యొక్క 51 (1) సెక్షన్ ప్రకారము గవర్నమెంటువారికి తంపడమైనది.

షెడ్యూలు

విరియా హాస్పిటలు !

ఉత్తరం: కిటుకుబోర్డు

తూర్పు: కార్పొరేషు స్ట్రీటుబోర్డు

దక్షిణం: జాయాడ్డుబోర్డు

పడమర: సెంకటాచలమొదలియారి

మద్రాసు సిటీ ఇంప్రూవుమెంటు ట్రస్టీలబోర్డువారి తంపున ప్రకటింపబడినది.

మద్రాసు, సి. రామచంద్రరెడ్డి,
6-8-51. కార్యదర్శి,
మద్రాసు సిటీ ఇంప్రూవుమెంటు ట్రస్టు

అమృత ప్రాస

జ్వరమేహములు, మేహపొడలు, తలనీడ, తర్మశ్యాతలు, తుంటిద్దరు, కీళ్ల నొప్పులు, కడుపు నొప్పులు, కాళ్ల లేకుండా తుంటలు, తిమ్మిరెక్కలు మొదలగువని హరించి, రక్తమును శుద్ధిపరచి, వృద్ధిగావించును 20 తు దప్పాకు. 3/8/-.

వైద్య మార్తాండ సుప్రఖ్యాతం

ఇండియన్ మెడిసిన్ హౌస్

బకింగ్ హాంపేట - విజయవాడ. 2.
(ఆంధ్ర పత్రిక కర్త)

కావలెను

అనేక రకముల గొప్ప తరగతి జార్మిక్ చేసిన క్యాలెండర్లకు ఆర్డరు సంపాదించుటకి ఏజంటు కావలెను. దరఖాస్తుదారులు అర్హత గలవారై యుండవలెను. కాంబిజ్జకు తిపాఫట్టు అవసరము. National Calendar Mfg. Co., Howrah.

వింకోలా

జబ్బు, గిర్జిడి, పాండువు, ప్రమం, తరువాత, పుష్టి లోపమవడమును అత్యధిక మనోక్రమయుడమును, శీఘ్రంగా కోలుకొనుటకు వింకోలా దివ్యమైనది.



గంటల పంచాంగం

ఖర సం॥ శ్రావణ బ॥ షష్ఠి
1951 సం॥ ఆగస్టు 22 బుధవారం
బు॥ షష్ఠి రా 1-40 అస్త పా 5-18
వర్జ్యం వ 1-5 ల 2-43 కు.

ఆంధ్రపత్రిక

ఒడలరుచి మీదనిండిన కండలు, యత్రియము తన మనంబున కగు ఆకుంఠిత నిదిలియనిది బలాయుష్కరమగు పరమధర్మప్రతమం కెంద్ర (మహాకవి)

ఖర సం॥ శ్రావణ బ॥ షష్ఠి
బుధవారం

బ్రిటన్ - ఈజిప్టు సంబంధాలు

సర్వియా విషయంలో మూడిరే, ఈజిప్టు విషయంలో కూడా బ్రిటిష్ ప్రభుత్వం దేశ, కాల పరిస్థితులకు అనుగుణంగా తన విధానాన్ని మార్చుకోలేక పోతున్నది. దాదాపు పదిహేనేళ్లక్రితం జరిగిన ఒడంబడికలను వర్తమాన పరిస్థితులకు అనుగుణంగా సవరించడం అవసరమని బ్రిటిష్ ప్రభుత్వం గుర్తించింది. కాని ఆ సవరణలు ఈజిప్టు, సర్వియా జాతీయాశయాలను తృప్తిపరచకలిగినవిగా ఉండాలని బ్రిటిష్ ప్రభుత్వం అంగీకరించలేకుండాఉంది. ఈజిప్టు, సర్వియాలను తక్కువగామాడటం, ఇకసాధ్యంగాదని బ్రిటన్ ఇప్పటికైనా గ్రహించి ఉండాల్సింది.

ఈజిప్టు, సర్వియాల జాతీయాభిమానులకులనుగుణంగా కాకపోతే కనుకటి ఒడంబడికలను అసలు సవరించడమైనా అవసరమే లేదు. సూత్రప్రాయంగా పూర్వపు ఒడంబడికలను సవరించడానికి సమ్మతించినంతమాత్రాన, ఇందుకు సంబంధించిన సమస్యలు పరిష్కారంకావు. ఇప్పుడు అటు ఈజిప్టులోనూ, ఇటు సర్వియాలోనూ బ్రిటన్‌స్థితి "ముందు నుయ్యి, వెనక గొయ్యి" అన్నట్లుఉంది. సర్వియాలో మూడు పరిశ్రమమను స్థానికప్రభుత్వానికి అప్పగించి, దేశంనుంచి వైదొలగితే బ్రిటనుకు ఒక్క బొట్టునూనెకూడా సప్లయికాకపోవచ్చు. అలాగే ఈజిప్టునుంచి సేనలను ఉపసంహరించుకొని, సుడాన్‌ను కైరో ప్రభుత్వానికి అప్పగింతపెడితే మిగిలిన బ్రిటిష్‌సామ్రాజ్యం అంతరించి పోతుంది. రష్యాతో యుద్ధంవస్తే ప్రాచ్య దేశాలకూ, పాశ్చాత్య దేశాలకూ భూమార్గాన రాకపోకల సంబంధాలు పూర్తిగా విచ్ఛిన్నమైపోతాయి.

కాబట్టి బ్రిటన్ అటు ఈజిప్టునుంచీ, ఇటు సర్వియా నుంచీ వైదొలగడానికి ఇష్టపడ్డంలేదు. అయితే ఈ రెండు దేశాల్లోనూ రోజు రోజుకూ బ్రిటిషు ప్రతికూలభావం ప్రబలమవుతూ ఉంటంవల్ల ఇష్టం ఉన్నా లేకపోయినా, ఇవాళ గాకపోతే రేపైనా బ్రిటన్ ఆ దేశాలనుండి వైదొలక్కతప్పదు.

ఈ పరిస్థితికి బ్రిటిషుప్రభుత్వం ఈ శతాబ్దారంభంనుంచీ అనుసరిస్తున్న విధానమే కారణం. అరబ్ లీగును ఏర్పాటుచేసి, అరబ్ జాతీయతత్వాన్ని ప్రోత్సహించుతూ బ్రిటన్ తన సామ్రాజ్యాన్ని సంరక్షించుకొంటూ వచ్చింది. మధ్య, సమీప, ప్రాచ్యంలో మరొక దేశానికి స్థావరంలభించకుండా చూడాలని బ్రిటిషుప్రభుత్వం ఈ విధానాన్ని అనుసరించింది. ఇప్పుడు తనకే స్థానం లేకుండా పోతున్నది.

1937 వ సంవత్సరంలో జరిగిన ఒడంబడికను ఈజిప్టు త్రోసిరాజంటే బ్రిటన్ చేయకల్గిందేమీ లేదు. మధ్యప్రాచ్యంలో బ్రిటన్‌కు నమ్మిన బంటుగా ఉంటున్న జోర్డాన్ రాజు అబ్దుల్లా హత్యతో బ్రిటిషు ప్రభుత్వస్థితి ఆ ప్రాంతంలో అధ్వాన్నమైంది. ఇస్రాయిల్ ప్రభుత్వం అమెరికా అండవు ఆజ్ఞల్లో ఉంటుందేగాని బ్రిటిషుప్రభుత్వానికి సహాయకారిగా ఉండదు. ఈ సందర్భాలన్నీ గ్రహించే సర్వియా ఈజిప్టులు సనుకటి ఒడంబడికలను రద్దుచేయడానికి తీర్మానించుకొన్నవి.

బ్రిటిషు విదేశాంగమంత్రి హెర్బర్ట్ మారిసన్ ఈ పరిస్థితిని నివారించడానికి విశ్వప్రయత్నం చేస్తున్నారు. బ్రిటన్-ఈజిప్టు సంప్రతింపుల అధ్యాయం ముగింపుకు రాకుండా మాడాలని ఈజిప్టు ప్రధానమంత్రికీ, విదేశాంగ మంత్రికీ ప్రత్యేక విజ్ఞప్తులుచేశారు. కాని 1937 ఒడంబడికను త్రోసిరాజనడం ఖాయమే అని ఈజిప్టు విదేశాంగమంత్రి స్పష్టంగా ప్రకటించారు. నూయజ్ కాలువ తగాదాపై భద్రతామండలిలో ఈజిప్టు ప్రతినిధి బ్రిటన్ విధానాన్ని విమర్శించిన ధోరణి మాస్తే బ్రిటన్-ఈజిప్టులమధ్య సఖ్యత ఏర్పడ్డంసాధ్యమా అనే అనిపిస్తుంది.

బ్రిటన్ ఎప్పటికైనా ఈజిప్టునుండీ, నూయజ్ కాలువ ప్రాంతంనుండీ తన సేనలను ఉపసంహరించుకోకతప్పదు. అది జరిగినతరువాత ఈజిప్టు నూడాన్‌ను అక్రమించుకోవడం తథ్యం. బ్రిటన్ ఈనాడే ఐచ్ఛికంగా ఇలాంటి మార్పులకు సమ్మతింపలేదు. ఈజిప్టు విషయంలో బ్రిటిషు ప్రభుత్వ విధానం మొదట్నుంచీ ఇలాగే ఉంది. కాబట్టే లార్డ్ ఆలెన్‌బీ "ఎదురుపడ్డానికి కొన్ని హక్కులను వదులుకోవడం తప్పనిసరి అయినప్పుడు, అవసరం అయినప్పుడు, ఆ హక్కులను ఐచ్ఛికంగా, వెంటనే, ఏలాంటి ప్రతిఫలాన్నీ కోరకుండా ఇచ్చివేయడం మంచిది" అని బ్రిటిషు ప్రభుత్వాన్ని హెచ్చరించాల్సి వచ్చింది. సర్వియా, ఈజిప్టుల విషయంలో బ్రిటిషుప్రభుత్వం ఇప్పటికైనా ఈ హెచ్చరికను గౌరవించి వ్యవహరిస్తే పరిస్థితులు దక్కబడగలవు.

పరిస్థితులు పూర్తిగా స్వాధీనంతప్పకముందే బ్రిటన్, సర్వియా, ఈజిప్టులతో అన్ని విషయాలకూ గౌరవప్రదమైన సమాధానాన్ని కుదుర్చుకోగలదనే నమ్మకం కలగడంలేదు. మధ్యప్రాచ్య రక్షణకు ఒక ప్రత్యేక వ్యూహాన్ని తయారుచేయడంలో నిమగ్నమైయున్న బ్రిటన్ ఈ సమస్యలను వాస్తవికదృష్టితో పరిశీలించగలదా? సర్వియాకు సమ్మతమైనవిధంగా బ్రిటన్ ఇంకేమీ చేయలేదని రిచర్డ్ స్టోక్స్ స్పష్టంచేశాడు. వాటిని తిరస్కరిస్తూ సర్వియా ఎదురు ప్రతిపాదనలు చేసింది. ఈ సంఘటన లేతిరిగ ఈజిప్టులో జరక్కుండా బ్రిటన్ జాగ్రత్త పడ్డం అవసరం.

భూకంపం

మిడ్నపూరు, ఆగస్టు 20: నేటి రాత్రి 8-19 కు ఇక్కడ భూమి ఉరుమునంటి శబ్దంతో దాదాపు అరనిమిషంపాటు కంపించింది. భూకంపం తీవ్రమైంది కాదు. నష్టం కలిగినట్లు తెలియలేదు.

కాలక్షేపం

ఎన్నికలు పనిమీదున్నాయి. కిందటి ఎన్నికల్లో వ్రాయడం తదితరం వచ్చిన ప్రతివాడికీ వోటుహక్కుంది. వచ్చే ఎన్నికల్లో అట్లాగాదు.

కారదాచటం అడవాళ్లకీ, మగవాళ్లకీ కూడా వివాహ వయస్సు నిర్ణయించినట్లు,

మనవాళ్లు మెంటు వోటు వయస్సు నిర్ణయిస్తూ శాసనం చేసింది అశాసనం ప్రకారం దాదాపు పదిహేడుకోట్ల మంది వోటర్లు తయారైనారు.

తల్చుకుంటే ఏ కళ్ళందరు కూడా వచ్చే ఎన్నికల్లో వోటిచేసే వారికి వోటు ఇవ్వకుండా, కాసే వోటిచేయక్కు. తమకోటు తమకే కావాలి వస్తు. అప్పుడు ఒకరు గెలవడం, ఒకరు ఓడిపోవటం అంటూ ఉండదు.

ఫలితే కాబట్టి ప్రతిబంధక ఏర్పడుతుంది! ప్రజాస్వామ్యదేవుడు తిరిగి రావాల్సిందే. దీన్ని పరిష్కరించడానికి.

ప్రస్తుతం మనకు అంత ప్రమాదం లేదు. అందరూ అందల మెక్కేవాళ్లే అయి, మోసేవాళ్లు లేకపోవడం అనేది మనదేశంలో ఇప్పట్లో జరగదు.

కాబట్టే అన్ని పార్టీలవారూ వచ్చే ఎన్నికల్లో వోటి చేయడానికి అభ్యర్థులు కావాలని ప్రకటనలు చేస్తున్నారు.

ఒక్క కాంగ్రెస్‌మాత్రం దరఖాస్తులను కోరడంలేదు. రాష్ట్ర, కేంద్ర శాసనసభల్లోని దాదాపు వాలుగు వేల స్థానాలకు కాంగ్రెస్ తరఫున అభ్యర్థులను నిలబెడతామని కార్యదర్శి కళా వెంకట్రావుగారిచేత ఒక ప్రకటన చేయించి తీరుతుంది.

వచ్చేఎన్నికల్లో గెలవడానికి ప్రజాపార్టీకి ఎక్కువ అవకాశాలున్నాయని ఆ పార్టీ నాయకులు ఎంతగట్టిగా చెప్పినా "కాంగ్రెస్ టికెట్" కావాలనేవాళ్ళే చాలామంది ఉంటారు.

'కైరాగి టికెట్' కోసం ఢిల్లీలో ప్రయత్నం చేయడం ఎంత కష్టంగా ఉంటేనో, ఈ రోజుల్లో కాంగ్రెస్ టికెట్ సంపాదించడం కూడా అంత కష్టంగానూ ఉంటుంది.

టికెట్ సంపాయించితే ఎన్నికల్లో గెలుస్తామనే ధైర్యంమాత్రం కొందరికుంటుంది.

అందుకే పుల్లయ్య తుంటు కాంగ్రెస్ పార్టీకి తన దరఖాస్తు పంపుకున్నాడు. పార్లమెంటరీ బోర్డు అభ్యర్థులందర్నీ స్వయంగా విచారించి, సమర్థులైనవారికే ఎంచాలని నిశ్చయించింది. పుల్లయ్యను ఇంటర్వ్యూకు పిలిచింది.

పార్లమెంటరీబోర్డు: ఏం పుల్లయ్యగారు మీరు కెయిలుకు ఎప్పుడొచ్చారు?

పుల్లయ్య: మీ కాళ్ళ కెయిల్లో ఉండేగా, చూడ్డానికి మీ కాన్నతో రెండుసార్లు వెళ్లాను. అప్పటికి నాకు వయస్సే!

పా. బోర్డు: అంటేనా; నీ అంతట నువ్వు స్వరాజ్యం తీసుకురావ్వేందుకు కెయిలుకు పోలేదన్నమాట!

పుల్లయ్య: చిన్నతనంలో స్వరాజ్యం కెయిల్లో ఉందనీ, అక్కడికి పోయేదాన్ని తీసుకురావాలనీ నాకు తెలీలేదు. తీరా నా కాసంగతి తెలిసి, రాజకీయాల్లోకి దిగేసరికి స్వరాజ్యం రానేవచ్చింది. కెయిలుకు పోవాలనే ఉద్దేశ్యం ఇప్పుడు నాకు లేదు.

పా. బోర్డు: మరి స్వరాజ్యం తీసుకురావడానికి నువ్వు ఏం చేశావు?

పుల్లయ్య: ఏమన్నా చేద్దామని అనుకుంటూ ఉండగానే స్వరాజ్యం వచ్చింది. కొన్నాళ్లు ఖద్దరువ్యాపారం చేశాను. చాలామందికి ఖద్దరు సప్లయి చేశాను.

పా. బోర్డు: నువ్వు ఎన్నాళ్లనుంచీ ఖద్దరు కట్తున్నావు?

పుల్లయ్య: స్వరాజ్యం వచ్చినతరవాతే మావూళ్ళో ఖద్దరు కొనేవాళ్లే లేకపోయినారు. రెట్టించిన సరుకు చాలా మిగిలిపోయింది. అప్పట్నుంచీ నేనూ, మూఇంట్లోవాళ్లూ, అంతా ఖద్దరే కడుతున్నాం.

పా. బోర్డు: స్వరాజ్యం కావడానికిముందు నువ్వు ఖద్దరు కట్టనే లేదన్నమాట!

పుల్లయ్య: స్వరాజ్యం వచ్చినతరవాతే నేగాదయ్యా ఖద్దరు ఉపయోగించి రెట్టించాను. అప్పట్నుంచీ నేను ఖద్దరే కడుతున్నాను.

పా. బోర్డు: కాసపథలకు బట్టలని ఎందుకు అనుకుంటున్నావు? ఇప్పుడు ఏంచేస్తున్నావు?

పుల్లయ్య: ఏదో వ్యాపారం చేసుకుంటున్నాను. అది అంత బాగా పొగటంలేదు. ఇంకోపని చేయడానికి వ్యవధి ఉంటంలేదు. ఎలాంటి మంచిపనైనా చేయకపోతేనూ వ్యాపారం రూపు కోల్పోవచ్చునిపించింది.

పా. బోర్డు: నువ్వు దేశానికి ఏమీ చేయకుండా కాంగ్రెసు టికెట్ కావాలంటే ఎలా వస్తుంది?

పుల్లయ్య: ఇకముందు చేద్దామని గడంతే చెప్పుంట. అయినా ఇదివరకు ఏంచేశామా విచారించడం మొదలు పెడితే మీరసలు అభ్యర్థులు ఎక్కడ దొరుకుతారు?

పా. బోర్డు: అందుకే నువ్వు కాంగ్రెస్‌లో చేరుకున్నావన్న మాట. అయితే కొత్తగా కాంగ్రెస్‌లో వచ్చినవాళ్లని అప్పుడే అభ్యర్థులుగా ఎలా పెడతాం?

పుల్లయ్య: పాతవాళ్ళేమో కాంగ్రెస్‌లోనుంచి పోతుండేవి. కొత్త వాళ్ల కేమో మీరు పెట్టరు. మరిమీకు వాలుకు చేలనుంది అభ్యర్థులు ఎక్కడ దొరుకుతారువ్వాయి?

పా. బోర్డు. నీకు కాంగ్రెస్ టికెట్ ఇవ్వకపోతే ఏం చేస్తావు?

పుల్లయ్య: ప్రజా పార్టీలో చేరిపోతాను.

పా. బోర్డు! నిన్ను పెడితే మరి గెలుస్తావా? ఖర్చులు భరించగలవా?

పుల్లయ్య: నా ఖర్చులూ మీరే భరిస్తే ఎన్నికలనికి పదిచేలు ఇచ్చుకుంటాను. గెలవడం అంటారా, అదంతా కాంగ్రెస్ మహిమేగదండి!

* * *

ఎందుకైనా మంచిదని పుల్లయ్య అన్ని పార్టీలకూ దరఖాస్తులు పెట్టుకున్నాడు. కాంగ్రెస్‌లో ఇంటర్వ్యూ కాంగానే ప్రజాపార్టీవాళ్లు పిల్చారు.

ప్రజాపార్టీ: మీరు ఎన్నాళ్లబట్టీ కాంగ్రెస్‌లో ఉంటున్నారు?

పుల్లయ్య: నేను కాంగ్రెస్‌లో అంటూ ఏప్పుడూలేను. ఖద్దరు కట్టటమే కాంగ్రెస్‌లో ఉంటం అయితే స్వరాజ్యం వచ్చినప్పట్నుంచీ కాంగ్రెస్‌లో ఉంటున్నట్లే అనుకోండి.

ప్రజాపార్టీ. అంతేకుముందు ఎందులో ఉంటున్నారు?

పుల్లయ్య! మా వూళ్ళో ఉంటూ ఉండేవాడ్ని.

ప్రజాపార్టీ: కాంగ్రెస్‌లో చేరి, ఆ సంస్థమీద అసహ్యంపుట్టి బయటికి వచ్చినవాళ్లే మా పార్టీవాళ్ళంతా. మరి మీలాంటివాళ్లకు స్థానంఉండదేమో!

పుల్లయ్య: మీఅందరికీ, కాంగ్రెస్‌లో చేరి కొంతకాలం ఉన్నతరువాత ఆ సంస్థం మీద విరక్తిపుడితే, మాలాంటి వాళ్లకు అసలు చేరకుండానే విరక్తి పుట్టేందికదండి!

ప్రజాపార్టీ: అయితే మీకుఎప్పుడూ కాంగ్రెస్‌లో చేరాలనిపించలేదా?

పుల్లయ్య: అనిపిందట్లం. తుదుధ్యాసే చేసేం కాంగ్రెసులో చేరగానున్నకున్నాను.

ప్రజాపార్టీ: మరి ఎందుకు చేర్లేదు?

పుల్లయ్య: మీరుకద్దంటే కాంగ్రెసులోనే చేరతాను. ఇద్దరూ పనికి రానంటే రంగాగారి రైతు పార్టీలో చేరతాను.

ప్రజాపార్టీ: నిన్ను నిలబెడితే నెగ్గుతావా? మీ ఖర్చు ఎలా మీ తరపెట్టుకుంటూ కేంద్రవిధి ఎంత ఇవ్వగలరు?

పుల్లయ్య: మూవురూ కాంగ్రెస్ బలగం చాలావుంది. అంతేకుమాత్రం వాళ్ళవ్వరు కాంగ్రెసుకు ఎదురుగా నిలబడి నెగ్గలేదు. మీరడిగిన వాటికి ఎన్నికలు అయింతరవాతగాని సమాధానం చెప్పలేను.

* * *

రంగాగారి రైతుపార్టీవారు ఖద్దరు అభ్యర్థుల కిందర్ని విచారించే పద్ధతి పెట్టుకోలేదు. ఎవరైనా పరే అపార్టీ పేరుతో ఎన్నికల్లో పోటీచేయవచ్చు. ఒకేస్థానానికి ఇద్దరు, ముగ్గురు పోటీ చేసినా అందులో ఎవరికి ఎక్కువ బలం ఉందో తెల్సినతరవాత వాళ్లకే పార్టీలో చెప్పుకుంటారు. అంచేత పుల్లయ్య ఇంటర్వ్యూకు పోవాల్సిన పని లేకపోయింది. తవ్వుళ్ళో ఈ కొత్తపార్టీ ఇంకా తలెత్తలేదు కాబట్టి తమమీద ఇంకోరు రైతుపార్టీ తరఫున నామినేషన్ వేసిప్రయోజనం లేదని కూడా పుల్లయ్యకు తెల్పు.

* * *

హిందూమహాసభవుంది పిలుపు వచ్చింది. వెళ్ళాలో, అక్కర్లేదో పుల్లయ్య తాలా నోజల్దాకా తేల్చుకోలేకపోయి నాడు. చివరికి హిందూమహాసభ వాళ్ళవూరు వచ్చింది.

హిందూమహాసభ: "ఏం పుల్లయ్యగారూ, ఖద్దరు కడుతూ మాకు దరఖాస్తు పంపించారు?

పుల్లయ్య: మా తాతముత్తాతల్ల పార్టీలో ఉండేవాడు.

హిందూమహాసభ: ఓహో! అలాగా; వంశపారంపర్యంగా వస్తున్న దన్నమాట. అయితే మీరు ఆఖరి ధారన్ స్థానంలోనే ఎందుకో?

పుల్లయ్య! కలవరించిపోయారు! మా అదుసుమీద మిసన్ కుట్టుకు వేసి హౌజుకు అద్దెయిక్కువ చేశాను. హౌజుకు సుర్రంబండీ ఎక్కువ తిక్కువ కాబట్టి ఇస్తున్నాను.

హిందూమహాసభ: యి లా చేస్తే ఆఖండధారన్ ఏర్పడుతుందంటండి?

పుల్లయ్య: మరి ఏం చేయాలి? మీరు చెప్పండి చూస్తాను.

హిందూమహాసభ! పాకిస్తాన్‌లో యుద్ధంవస్తే మీరు ప్రాణాలు అర్పించాలి.

పుల్లయ్య: అలా సమయం అర్పించి జాకా కూడా ఉంటయ్యా, పాకిస్తాన్‌లో యుద్ధం అంటూ వస్తే!

* * *

పోలిటికుపార్టీవాళ్లుమాత్రం ఏ విచారణా లేకుండానే, ఏమరకతులూ పెట్టకుండానే పుల్లయ్యను తమపార్టీ అభ్యర్థిగా నిర్ణయించుకున్నారు. కొద్దో, గొప్పో ఉన్నవాడు. ఏ విషయం మీదా ఆతనికి ఖచ్చితమైన అభిప్రాయాలు లేవు. అందికి ప్రమాదం కానంతవరకూ ఏప్రణాళికనైనా అంగీకరిస్తాడు. అప్పుడప్పుడు దొంగ వ్యాపారం చేసినట్లు ఫిర్యాదులు వచ్చినా, పార్టీలో చేర్చినతరవాత అతన్లో పరివర్తన తీసుకురాగలం అని నాయకులు నమ్మారు.

ఈసంగతి తెలిసి కమ్యూనిస్టులు కూడా, పుల్లయ్య తమ అభ్యర్థి అని ప్రకటించకపోయినా, కమ్యూనిస్టులు అందరూ పుల్లయ్యగారి అభ్యర్థిత్వాన్నే బలపర్చాలని తీర్మానం చేసి పార్టీ కమిటీకి పంపించారు.

* * *

కామరాజ్యపరిషత్తు వాడుగానీ, పార్వతీపురంలోని రెండు ముఠాల వారుగానీ పుల్లయ్య నియోజకవర్గం కోరికే కాలేదు.

పుల్లయ్య బ్రాహ్మణుడు కాదు అంటే చాలమంది జస్టిస్‌పార్టీవారు పుల్లయ్యకు వోటివెయ్యటానికి ప్రయత్నాన్ని విరమించుకున్నారు.

* * *

జాతీయవేషం దాల్చి పయ్. పుల్లయ్య నియోజకవర్గంలో పోటీయే లేదు. దేశం మీద తిరుగుబాటు ఈ విధంగా పోటీలేకుండా ఎన్నికైనవాళ్లు బందమంటైనా లేరు.

పుల్లయ్య తమపార్టీ అభ్యర్థి అంటే, తమ పార్టీ అభ్యర్థి అని అన్ని పార్టీలవారూ ప్రకటించుకున్నారు. పుల్లయ్యమాత్రం ఎవరి ప్రకటనలనూ కాదనలేదు.

ఈ విధంగా అన్ని పక్షాల విశ్వాసాన్ని చూరగొనగల్గినవాడు ప్రధానమంత్రి కాకపోయినా అనమం మంత్రి అయినా కావడం న్యాయం అని మనస్సులో మాత్రం అనుకున్నాడు.

ఈసంగతి తెలిసి కమ్యూనిస్టులు కూడా, పుల్లయ్య తమ అభ్యర్థి అని ప్రకటించకపోయినా, కమ్యూనిస్టులు అందరూ పుల్లయ్యగారి అభ్యర్థిత్వాన్నే బలపర్చాలని తీర్మానం చేసి పార్టీ కమిటీకి పంపించారు.

* * *

కామరాజ్యపరిషత్తు వాడుగానీ, పార్వతీపురంలోని రెండు ముఠాల వారుగానీ పుల్లయ్య నియోజకవర్గం కోరికే కాలేదు.

పుల్లయ్య బ్రాహ్మణుడు కాదు అంటే చాలమంది జస్టిస్‌పార్టీవారు పుల్లయ్యకు వోటివెయ్యటానికి ప్రయత్నాన్ని విరమించుకున్నారు.

* * *

జాతీయవేషం దాల్చి పయ్. పుల్లయ్య నియోజకవర్గంలో పోటీయే లేదు. దేశం మీద తిరుగుబాటు ఈ విధంగా పోటీలేకుండా ఎన్నికైనవాళ్లు బందమంటైనా లేరు.

పుల్లయ్య తమపార్టీ అభ్యర్థి అంటే, తమ పార్టీ అభ్యర్థి అని అన్ని పార్టీలవారూ ప్రకటించుకున్నారు. పుల్లయ్యమాత్రం ఎవరి ప్రకటనలనూ కాదనలేదు.

ఈ విధంగా అన్ని పక్షాల విశ్వాసాన్ని చూరగొనగల్గినవాడు ప్రధానమంత్రి కాకపోయినా అనమం మంత్రి అయినా కావడం న్యాయం అని మనస్సులో మాత్రం అనుకున్నాడు.

"యూరప్‌లోని స్వతంత్ర రాజ్యాలకు కమ్యూనిస్టులచేత విముక్తిచెందవలసే కోరికలేదు. కమ్యూనిస్టు ప్రమాదం ఈ వాడు ఒక్క యూరప్‌కే పరిమితమైనదేదు; కొరియా మొదలుకొని ఇండోచైనా మలయా, బాల్కన్స్, జర్మనీదాకా పరివ్యాప్తమైనప్పుడు భూభాగం అంతా ఈ ప్రమాదానికి లోనైవుంది. అందువల్ల ఈ ప్రమాదాన్ని మనం సరిగా ఎదుర్కోవాలంటే, అది అట్లాంటిక్ ఒడంబడికతో ఒక్కదానితో కాదు.

వివిధ ప్రాంతాల పరిస్థితులను దృష్టిలో పుంచుకొని వాటికి అనుగుణమైన ఒక రకంగా వ్యవస్థను ప్రపంచ పరివ్యాప్తమైన దానిని నిర్మించుకోవలసి వుంటుంది. ఇందుకు తోడుగా ఈ వ్యవస్థలో పాల్గొనే వివిధ రాజ్యాలకు బలసంపన్నమయినూ చేయవలసి వుంటుంది" అని ఈడెన్ వివరించాడు.

"ఈ అన్నిటికంటే కూడా ముఖ్యమైన విషయం మరొకటి వుంది. ఈ పరిస్థితులకు ఏర్పాట్లన్నీ పరాయణంగా మనం భావించకూడదు. ప్రపంచం మొత్తంమీద అంతర్జాతీయమైన ప్రభుత్వం ఒకటి ఏర్పడి దాని ఆధ్వర్యానికి వివిధ దేశాలు లోబడివుండడం అలవర్చు కొనేటంతవరకు ప్రపంచంలో అసలైన శాంతిధ్రవణలు ఏర్పడవు. ఇట్టి అంతర్జాతీయ ప్రభుత్వం ఏర్పాటుచేయడమే మన అంతిమ లక్ష్యం అయివుండాలి." అని ఈడెన్ ఉపన్యసించాడు.

ఢిల్లీ ప్రభుత్వ ఋణం

న్యూఢిల్లీ, ఆగస్టు 20: నూటికి 8 రు. చొప్పున వడ్డీ ఇస్తామంటూ ప్రభుత్వం యీమధ్య ప్రజలకు 50 కోట్లు రూ. అప్పు అడిగింది. ఈ అప్పుకు ప్రజల దగ్గరనుంచి తందాలు పుచ్చుకోవటం ఇవాళ ప్రారంభించారు. తందాలుపుచ్చుకోవటం ప్రారంభించిన 3 గం. 15 నిముషాలకల్లా కోరిన మొత్తం యాభైకోట్లు సమకూరింది. మధ్యాహ్నం 12 గం. 15 నిముషాలకు తందాలు పుచ్చుకోవడం ఆపివేశారు.

తొలి 26 నేదీన గోళీబోలులో నెహ్రూ శ్రాద్ధ కార్యక్రమం తరగతుల మహాసభ జరుగుతుంది. శ్రీ నీర్మూరు జమీందార్ గారు అధ్యక్షత వహిస్తారు.

సోవియట్ రష్యా ఉపగ్రహ రాజ్యాలలో అశాంతి

షికాగో సమావేశంలో ఈడెన్ ప్రసంగం

షికాగో, ఆగస్టు 20: "రష్యా పారిశ్రామ్యీకరణ క్రమంగా విచ్ఛిన్నమైపోతున్నది. సోవియట్ యిండస్ట్రీ శ్వాసిస్తూ సహించలేక బల్గేరియా, రుమేనియా మొదలైన ఉపగ్రహ రాజ్యాలు పటలేని కసితోను ఆగ్రహంతోను ఘూర్జిల్లిపోతున్నాయి" అని బ్రిటిష్ కన్సర్వేటివ్ పార్టీ ఉపాధ్యక్షుడు ఆంథోనీ ఈడెన్ ఈ వేళ యిక్కడ షికాగో విశ్వరాజ్యసమితి అపోసియేషన్ సదుపాయేశంలో ప్రసంగిస్తూ అన్నాడు.

"బల్గేరియా రుమేనియాలలో ఈ మధ్య మంత్రులు మొదలుకొని చిన్నచిన్న ఉద్యోగులదాకా అసేకమందిని పదవులనుంచి తొలగించడం జరిగింది ఈ పరిస్కారగలు ఈ అశాంతి తమ రాజ్యాలయొక్క సౌష్ఠవం కేదార్చ లాగ్న్ని సూచిస్తున్నాయి. లోలోపల యింకా ఏమేమి లుకలుకలున్నాయో మనకు తెలియదు; అయితే ఒకవిషయం మాత్రం గట్టిగా చెప్పవచ్చు. పాశ్చాత్యరాజ్యాల పైచిలం పెరుగుతున్న కొద్దీ ఈ అంతర్విభేదాలు మరింత తీవ్రమై ఇంకా ప్రస్ఫుటమైన స్వరూపం తొల్చగలవు.

"పాశ్చాత్య రాజ్యాలలో మిశ్రత్వం కాకపోయినా, కనీసం శాంతి పాలనకయ్యైనా పాటించాలని రష్యాగమనుకునినంగా బాంధిస్తున్నట్లయితే, మిత్ర రాజ్యాలతో లోగడ చేసుకొన్న ఒప్పందాలను రష్యా యిష్టమైనా చిత్తశుద్ధితో అనుసరించడం అవసరం. ముందు ముందు మనకు చాలా కష్టంలో కాలు రానున్నాయి. ఇకముందే మనం పోయిన పాడు ఈ ప్రయాణాలనే ఎదుర్కోవలసి వుంటుంది. కాని లక్ష్యమీద దృష్టిని నిబద్ధంచేసి, మనం అంతా ఏకార్థమతులమై ముందుకు పోగలిగినట్లయితే, కష్టనష్టాలన్ని తప్పక చేరుకోగలం. ప్రపంచంలో శాంతి ధ్రవణలను కుదిరంగా సెలలోల్పడం అన్నది మన కర్తవ్యం. ఎంతకూ త్రియా మించిన విషయం కాదు.

"విశ్వరాజ్య సమితిద్వారా ప్రపంచంలో శాంతిధ్రవణలను సెలలోల్పడానికి పాశ్చాత్య రాజ్యాలు ఎన్నో ప్రయత్నాలు చేశాయి. కాని వస్తుస్థితి విరిచిన వారాలతో మనం ఏమా

రేడియో

ఆగస్టు 23 గురువారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (వి) వరకు 7-30 మద్రాసు వరకు 8 ఆంగ్లమున వా॥

మ॥ 12-30 మార్యమిక పాఠశాలా విద్యార్థులకు, హిందీపాఠము శ్రీలు సంస్కృతులురామానంద ప్రవచనం ఎస్. ఎస్. సుందరేశ్వరరావు 1 మద్రాసు (వి) వరకు 1-30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 2 మద్రాసు (వి) వరకు 2-15 మన్నతపాఠశాలా విద్యార్థులకు మనదేశపు ఆర్థిక పురోగతి విద్యుచ్ఛక్తి ప్రవచనం ఎం. వి. నరసింహారావు మాట్లాడుతున్న అనియా దీన ప్రవచనం పాఠశాలా చివరగా 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు అనివచనం రాగి ప్రవచనం ప్రశ్నలు జవాబులు అలరించు పాటలు

సా॥ 5-30 వర్షపాత మాంతరేవి 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రవచనము వాతావరణము 6-20 కమలా అనంత కృష్ణన్ 7 క్లారినెట్ వీణయ విద్వాంసుడు 7-30 తమిళప్రవచనం 7-45 (వి) వరకు 8-15 రాగం తానం పల్లవి కుమారికొండాన్ వెంకటాచలపుత్రుడు 8 ఆంగ్లమున వా॥ 9-15 ఆంగ్లమున గ్రంథపఠనము 9-30 (వి) వరకు 10 పాట్యసంగీతం (వి) 10-30 ముగింపు.

మద్రాసు (వి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 వి. కె. పద్మనాభన్ (వి) 7-30 (వి) వరకు

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మార్యమిక పాఠశాలా విద్యార్థులకు హిందీ పాఠము జానపదం, సంస్కృతులు రామానంద ప్రవచనం ఎస్. ఎస్. సుందరేశ్వరరావు 1 గిత మాధవి 1-30 (వి) వరకు 1-40 వీణా సంగీతం (వి) 1-50 తెలుగున వా॥ 2 మద్రాసు వీణయ విద్వాంసుడు 2-15 మన్నత పాఠశాలా విద్యార్థులకు మనదేశపు ఆర్థిక పురోగతి విద్యుచ్ఛక్తి ప్రవచనం ఎం. వి. నరసింహారావు మాట్లాడుతున్న అనియా దీన ప్రవచనం పాఠశాలా చివరగా 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు అనివచనం వద రాగి ప్రవచనం ప్రశ్నలు జవాబులు అలరించు పాటలు.

సా॥ 5-30 (వి) వరకు 6-30 పాయం సంగీతం (వి) 6-30 గ్రామముల కార్యక్రమం వక్షపాయుగోష్ఠి జానియగీతం విశేషాల ప్రసారం వరకు వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామముల కార్యక్రమం గీతవళి 7-30 కంఠీరవ 7-45 విమర్శిని కథలు కార్యక్రమం అభ్యర్థన పోస్టుద్వారా కథ కాంతిక్షేత్రపరిధి త్రిపురి నరసింహముమంతి కథ వకము ప్రకటించిన కళావళి 8-15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 8-30 మన్నిపేటి మాంతరేవి 9 ఆంగ్లమున వా॥ 9-15 ఎస్. ఆర్. కాంతం వీణ 9-30 ముగింపు

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతము 7-30 ఎం. కె. పార్థసారథి 8 ఆంగ్లమున వా॥

మ॥ 12-30 మార్యమిక పాఠశాలా విద్యార్థులకు కమలాకుమారి 1 మహిళా మండలి రాధే హరిమిత్రా అప్పటి భారతజాతి పిరియడ్ కథ వకి కథల వట్టాంధ్ర విశాలాక్షి వేణుగానము కుటుంబము ప్రవచనం 1-30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1-50 వీణ సంగీతం (వి) 2-10 (వి) వరకు 2-15 మన్నత పాఠశాలా విద్యార్థులకు కమలమున 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు కమలమున 4 30 పాట్యసంగీతం (వి).

సా॥ 5-30 ఎస్. వి. మన్నస్వామి అగస్త్యరం 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రవచనము వాతావరణము 6-20 కమలా అనంత కృష్ణన్ 7 క్లారినెట్ వీణయ విద్వాంసుడు 7-30 తమిళప్రవచనం 7-45 (వి) వరకు 8-15 రాగం తానం పల్లవి కుమారికొండాన్ వెంకటాచలపుత్రుడు 9 ఆంగ్లమున వా॥ 9-15 ఆంగ్లమున గ్రంథపఠనము 9-30 (వి) వరకు 10 పాట్యసంగీతం (వి) 10-30 ముగింపు.

మద్రాసు (వి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 వి. కె. పద్మనాభన్ (వి) 7-30 (వి) వరకు

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మార్యమిక పాఠశాలా విద్యార్థులకు హిందీ పాఠము జానపదం, సంస్కృతులు రామానంద ప్రవచనం ఎస్. ఎస్. సుందరేశ్వరరావు 1 గిత మాధవి 1-30 (వి) వరకు 1-40 వీణా సంగీతం (వి) 1-50 తెలుగున వా॥ 2 మద్రాసు వీణయ విద్వాంసుడు 2-15 మన్నత పాఠశాలా విద్యార్థులకు మనదేశపు ఆర్థిక పురోగతి విద్యుచ్ఛక్తి ప్రవచనం ఎం. వి. నరసింహారావు మాట్లాడుతున్న అనియా దీన ప్రవచనం పాఠశాలా చివరగా 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు అనివచనం వద రాగి ప్రవచనం ప్రశ్నలు జవాబులు అలరించు పాటలు.

సా॥ 5-30 (వి) వరకు 6-30 పాయం సంగీతం (వి) 6-30 గ్రామముల కార్యక్రమం వక్షపాయుగోష్ఠి జానియగీతం విశేషాల ప్రసారం వరకు వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామముల కార్యక్రమం గీతవళి 7-30 అవధాన పాఠశాలా ప్రక్రియలు జవనవ్వు వరకు మనుకు ప్రవచనం టి. వి. రంగారావు 7-45 గిత సంగీతం (వి) 8 కమలేశ్ జానపదగీతాలు 8-15 (వి) వరకు 9-30 వి. ఎం. కృష్ణమూర్తి 10 విదిమాపాలు (వి) జనమందరి రిగిలిన పామియూర్ కథనవి వనవిహరం కల్పనవ యుద్ధం విరోధి మహర్ హుమారి మంజర్ కమల్ కేపూర్ 10-30 ముగింపు.

హైదరాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 తెలుగు హిందీలో వేద కార్యక్రమ తమిళ 7-20 కాత్యాయనంగీతం 7-30 కమల్ రాజాలక్ష్మి 8 ఆంగ్లమున వా॥ 8-15 కాత్యాయనంగీతం అంబరాన్ అప్పే.

మ॥ 12-30 ఉర్దూయా రాధే (వి) 1 పీ జంపాన్ 1-30 ఆంగ్లమున వా॥ 1-40 గోల్ కాన్డ్ (వి) 1-50 తెలుగున వా॥

సా॥ 5-30 బాలవిహారం బృందగానము ప్రశ్నలు జవాబులు అనగనగా కథ బాలానంద 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రవచనము 6-20 కాత్యాయనంగీతం 6-45 గ్రామసీమ గీతవళి ఎం వెంకట్రాజా 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ ఆధికారాధికారుల సంభాషణ మనుకు రూపకము పద్మావతి ఎం. వెంకట్రాజా 7 పాట మూర్కెట్ రరక్ష కాలవరణము 8-15 హిందీ ప్రవచనం 8-30 గిత హైదరాబాద్ 8 40 విశ్వవిద్యాలయాలకు ఆంగ్లమున ప్రవచనం 9-55 విరామ సంగీతం (వి) 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9-30 మీరజోరిపపాలిక (వి) 10-15 ముగింపు.

కాన్పూర్ రేడియో

మద్రాసు, ఆగస్టు 21: పెరంబూర్ కార్మికులలో కెల్సకవెడ్డపాక్టరీ వద్ద కేంద్ర పాయం కాలం బదువ్వక ఏజన్సుల గంటలమర్య కాన్పూర్ రేడియో స్టేషనుకు సంబంధించింది.

వరంగల్లు జిల్లాలో సాయుధ దుండగుల దాడి

హైదరాబాదు, ఆగస్టు 20: మొన్న వరంగల్లు జిల్లాలోని ధర్మార్థిగ్రామం పై సాయుధ దుండగులు పెద్ద జట్టుగా వచ్చిపడి గ్రామపెద్దను హత్యచేశారనీ, మరి నలుగురిని గాయపరిచారనీ అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది. ఈ దుండగులు తుపాకులు, కత్తులు, గొడ్డళ్లు ధరించి వున్నారట. 6 తులాల బంగారం, రు. 800/-లు కొట్కం, 30 గొర్రెలు, కొంత నియ్యంకూడా వీరు లూటీచేసినట్లు తెలుస్తున్నది.

తిరుపతిలో బిల్లు కలెక్టరుపై కేసు

జామీనుకు మేజిస్ట్రేటు నిరాకరణ

తిరుపతి, ఆగస్టు 17: ఆదివారంటు కమర్షియల్ టాక్స్ ఆఫీసులో బిల్లుకలెక్టరుగా పనిచేస్తూవుండిన జి. రామకృష్ణయ్య అనే వ్యక్తి పై ఆదాయపన్ను ఎగవేతకు సంబంధించి ఎం. నరసింహారావుగారి వద్దకు వేడు విచారణకై వచ్చింది. ముద్దాయి అభ్యర్థించుచేసినమ్ము జామీనుపు రూ. 50 వేల వరకు వుండివచ్చునని, ఆ కారణంగా ఇప్పు డతనికి జామీను ఇస్తే అతడు అభ్యర్థిత్యైనా పూడు పోతుందు; లేదా పరారీ అయినా కావచ్చునని అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. నరసింహారావుగారి గా వాదించారు. భారీ ధరాతకుల పై ముద్దాయి జామీను ఈయవచ్చునని అతని తరపు న్యాయవాది టి. ఇ. రాజగోపాలాచారిగారు వాదించారు. ఇరు పక్షాల వాదనలు విన్నమీదట మేజిస్ట్రేటుగారు జామీను ఈయ నిరాకరించారు. రామచంద్రయ్యకెట్టిన ఐ. పి. సి. 409, 468, 477 సెక్షనుల నమరించి అరెస్టుచేశారు. అతనిపై డిపార్టుమెంటల్ విచారణ జరుగుతున్నది. (స్వ. వి.)

తిరుపతికాలేజిలో వి. కాం. విద్యార్థుల ఆందోళన

తిరుపతి, ఆగస్టు 17: స్థానికకాలేజి అధికారులు ప్రచురించిన ప్రాస్పెక్టస్ నమరించి వి. కాం. లో రెండవ భాగంగా తమిళకర తీసుకొని చేరిన విద్యార్థులంతా యిప్పుడు హిందీ తరగతులకు హాజరు కమ్మని తాఖీదు చేశారు. ఇప్పటికే క్రిస్మస్ నాటికి ఒక నెల రోజులపాటు పాఠాలు గడిచాయి. ఈ విషయం దేవస్థానం కమిటీకి, విన్నపాలకు వివేదించినా ఫలితం లేకపోయింది. రెండవభాగం విషయంలో ఇలాటి విపరీతాలంటూనాయంటే కాలేజిలో ప్రవేశించేటప్పుడే తమకు కిగ్గ విధ్యాపట్టు తాముచేసుకొని వుండేవారమని విద్యార్థులు వాపోతున్నారు. (స్వ. వి.)

దేవస్థానం పత్రంలో దొంగతనం

తిరుపతి, ఆగస్టు 17: నిన్న దేవస్థానం పత్రంలో పనిచేస్తున్న చంద్రగిరి పబ్లిక్ లెక్కరుగారి కాబాను రూ. 86/-ఎవరో అపహరించారు. అధికారులకు ఫిర్యాదు అందింది. స్వ. వి.

తిరుమల వంచాయితీకి నీటి సరఫరా స్కీము

తిరుపతి, ఆగస్టు 18: తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీవారు, వి. వెంకటస్వామినాయుడుగారి అధ్యక్షతన, యీ 11వ తేదీ సమావేశ మైనారు. తిరుమల పంచాయితీకి నీటి సరఫరా స్కీము కు అర్థ గ్రాంటు ఇవ్వవలసిం దిగా కోరుతూ కమిషనర్ గారు పంపిన లేఖను ఆమోదించి, సూపర్వైజర్ చార్జీలు ఇచ్చుటకు కమిటీ వారు ఒప్పుకున్నారు. స్వ. వి.

కర్నూలుజిల్లా కాంగ్రెసు ఎన్నికలు

మార్కాపురం తాలూకాలో కొందరి గెలుపు

మార్కాపురం, ఆగస్టు 18: కర్నూలుజిల్లా కాంగ్రెసు సంఘ సభ్యత్వ స్థానములకు, యీ తాలూకాలో జరిగిన నియోజకవర్గాలలో ఎన్నికోద్యోగి పిడతిల రంగారెడ్డిగారు, యీ పట్టణ రహదారి బంగాళాలో ఎన్నికలు జరిపించారు. మార్కాపురం నియోజకవర్గమున రామదుర్గ రామయ్యగారు జామీనేషన్ ఉపసంహరించుకొన్నందున్న పోటులు విద్యావాదంగారు పోటీలేకుండా ఎన్నికైనారు. అన్నమసముద్రం నియోజకవర్గంలో యిమ్మడిశెట్టి హనుమయ్యగారు జామీనేషను ఉపసంహరించుకొన్నందున కొండిశెట్టి వెంకటరత్నంగారు, దూపాడు నియోజకవర్గంలో మిగతావారు తమ జామీనేషన్లు ఉపసంహరించుకొన్నందున కటికి లక్ష్మీనారాయణగారు పోటీలేకుండా ఎన్నికైనారు.

పిరభద్రాపురం యెర్రగొండె నియోజకవర్గంలో అన్నారాజుసోమసుందరం గారికిని, అన్నపురెడ్డి బాలకోటిరెడ్డి గారికి తీవ్రంగా పోటీజరిగినది రెండు ఓట్ల మెజారిటీతో అన్నపురెడ్డి బాలకోటిరెడ్డిగారు ఎన్నికైనారు.

హిందూ ముస్లిం ఐక్యత

ముఖ్యమంత్రి వెల్లోడీ ఉద్ఘాటన

హైదరాబాదు, ఆగస్టు 20: ముఖ్యమంత్రి వెల్లోడీగారు నిన్న కుల్బర్గా జిల్లాలోని ఒక దర్గాదర్శ పుణ్యక్షేత్ర ప్రారంభోత్సవం జరిపారు. ఈ పుణ్యక్షేత్రములో హిందువులు, ముహమ్మదులు సమానమైన పుణ్యాత్మాంతో పాల్గొంటూ వుండటంవల్ల, సంస్థానంలో ఈ రెండు మతవర్గాలమధ్య ఎంతటి సామరస్యం కుదురుకొన్నదీ ముఖ్యమంత్రిగారు ఆవిష్కరించారు. ముఖ్యమంత్రిగారు ఆ దర్గాను లోగడ ఒక స్మారకమందిరపు పేరిట హిందూ మతిష్ఠకు కట్టించివున్నాడనీ, ఈ విషయంలో ఆవాదు హిందువులు ముస్లింలు పరస్పర సహనభావం ఎంతగా పాదుకొన్నదీ వ్యక్తంకాగలదని అంటూ, సంస్థానంలో సదా యీ సద్భావన నిలచివుండేలా అందరూ కృషిచేయవలసిందని కోరారు.

వెనుకబడిన తరగతుల సంఘం

హైదరాబాదులో ఏర్పాటు

హైదరాబాదు, ఆగస్టు 16. మద్రాసు, బొంబాయి, మధ్యప్రదేశ్ మొదలైన ప్రభుత్వాలవారు వెనుకబడిన తరగతులుగా పరిగణించినట్టి వివిధ కులాలవారు హైదరాబాదు ప్రభుత్వం చేతిమీదుగా త్రిపక్షీయులు ఏర్పాటు చేసి విద్యా ఉద్యోగాల్లోనూ, ఉద్యోగాల్లోనూ కన్నవన్ను సంపాదించి పెట్టడానికిని హైదరాబాదు సంస్థానం వెనుకబడిన తరగతులసంఘం అని ఒకసంఘం ఈనెల 12వ తేదీ నాడు ఏర్పాటు చేయబడింది. ఈ క్రిందివారు అడ్హాక్ సంఘ, ఉపసంఘాల్లో సభ్యులై ఉన్నారు.

(1) శ్రీ శంకరలింగాదాసు, కృష్ణస్వామి, కె. ఈశ్వరయ్య, టి. నరసింహులు, పి. రామయ్య, కాసర్ల మూర్తాచారి, పోలం వీరయ్య, భాస్కరం నరసింహులు, గజపతి రాయబర్గ, రఘువాధసింగ్, యస్. బాలయ్య, రంజిత్ సింగు, కాబూ సింగు, పెండ్యాల యాదయ్య, కేసరిసత్యయ్య రామచంద్రజీత్, కాబూ రావు వర్మ, కాబయ్య, కాళోజీ, గుంటకవర సయ్య, నాగయ్యగార్లు.

(2) శ్రీ లోజ్జం నరసింహులు, గజపతిరాయవర్మ, కాబూరావు వర్మ, శంకర్ జీ లాడా, పి. రామయ్య, టి. నరసింహులు, కృష్ణస్వామిగార్లు.

పాడుబడిన బావిలో 15 ఏండ్ల బాలిక శవం

కిందరాబాదు, ఆగస్టు 19: మొన్న శుక్రవారం సాయంకాలం తుపవరికి ఊరికాటు ఒక బావిలో 15 ఏండ్ల ఒక అమ్మాయిశవం తేలుతూ కనిపించినట్లు ఇక్కడి వర్తమానం వచ్చింది.

ఎవరో సంఘద్రోహులు ఆ అమ్మాయిని బలాత్కారంగా లేవదీసుకొని పోయి, హత్యచేసి, శవాన్ని అపాడుపడిన బావిలో పడివేసినట్లు అనుకొంటున్నారట. ఈ సందర్భంలో రేగుతున్న ముస్లీములను అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది.

హైదరాబాదు ఆంధ్ర రచయితల సమావేశము

హైదరాబాదు, ఆగస్టు 16: స్వతంత్ర దినోత్సవ సందర్భంగా నిన్నటి దినం స్థానిక బాలసరస్వతీ గ్రంథాలయంలో ఆంధ్ర రచయితల సమావేశము దేవులపల్లి కామానుజరావుగారి అధ్యక్షతన జరిగింది. తత్ఫలము భాగినీ నారాయణమూర్తి, తాళ్లూరి రామానుజస్వామి, దాశరథి, అద్దూరి, బెల్లంపల్లి, యస్. ఆంజనేయశాస్త్రి, పింగళి రాజా లింగమూర్తి, కుంట్రిప్రగడ వెంకటేశ్వరరావు, భూపాలరావు బూర్గుల రంగనాథరావుగార్లూ, ఇంకా చాలామంది అందులో పాల్గొన్నారు. శ్రీమతులు ఇల్లిందల సరస్వతీదేవి, లోకమంది సత్యవతీదేవిగారు కూడ తమ సభకు దయచేశారు.

రచయితలు తమ రచనలను వినిపించి సందర్భాన్ని శ్రోతల కానందింపజేశారు. రచయితలు తమ రచనలను ప్రజా సమస్యలను తీసుకొని చేయవలయునని, ఆల్లు చేయనిచో నిర్జీవశక్తిని రచనలలో ఏర్పడుట తప్పదని అధ్యక్షులవారు కొట్టివేశారు.

పంచవర్షప్రణాళికలో రాష్ట్రప్రభుత్వకార్యక్రమం

శాసనసభలో ప్రభుత్వప్రకటనవివరాలు

మద్రాసు; ఆగస్టు 20: ఆర్థిక రాజ్యాల విషయంలో మన రాష్ట్రం అన్ని రాష్ట్రాలకు తీసికట్టుగా వుంది. ఈ కొరతి తీరాలంటే పరిపంట అభివృద్ధి కావాలి. ఇప్పుడు ప్లానింగు కమిషన్ వారి పంచవర్ష ప్రణాళికలో పేర్కొనబడిన పెద్ద ప్రాజెక్టుల వల్ల గోదావరిపంట అభివృద్ధిలోకి రావచ్చునాగాని, అందువల్ల మరి నియ్యం తీసేమనకు ఒరిగేదేమీ లేదు. ఇక మన పాలపట్టి కొరత తీరాలంటే కృష్ణా గోదావరీ జలాలను ఇంకా ఇతర దక్షిణాదివారి జలాలను స్వాధీనం చేసుకొని, వాటిని కొత్త పొలాలకు మళ్లించి పుష్కలంగా మరి పండేటట్లు చూచుకోవలసివుంది. అందుకుగాను మద్రాసు ప్రభుత్వం ఒక పంచవర్ష ప్రణాళికను తయారు చేసింది. భారతి పంచవర్ష ప్రణాళిక ప్రథమ భాగంలో గాక పోయినా, రెండో భాగంలో అన్నా ఈ పథకంలో నికొన్ని ముఖ్యమైన ప్రాజెక్టులకైనా స్థానం లభిస్తుందని ఆశిస్తున్నాం" అనిమద్రాసు ప్రభుత్వం తేడు కమిషన్ ప్రణాళికను గూర్చి ఒక ప్రకటనను శాసన సభిల పంయుక్త సమావేశంలో సభ్యులకు అందజేసింది.

ఈ 15 సంవత్సరాల ప్రణాళికలో మొత్తం 52 ప్రాజెక్టులు వున్నాయి. కృష్ణాగోదావరీ జలాల ప్రక్రమ వినియోగానికి ప్రాముఖ్యం ఈయబడింది. ఇందులో మొదటిస్థానం కృష్ణా పెన్నారు ప్రాజెక్టుకు ఇచ్చారు. రెండో స్థానం రామపాద సాగరం నిర్మాణం లభించింది. ఈ రామపాద సాగర నిర్మాణం రెండు దశలలో పూర్తిచేయవచ్చు నన్న సూచన ఇందులో వుంది. దీని నిర్మాణానికి అయ్యేఖర్చు మొత్తం 10650 లక్షల రూపాయలు. అయితే ఈ ప్రాజెక్టును గూర్చిన ప్రస్తావన ప్రస్తుతం ఆమలు జరపాలనుకుంటున్న పంచవర్ష ప్రణాళికలో లేదు.

ఈ పంచవర్ష ప్రణాళికలో 14 నీటి పారుదల పథకాలకు సంబంధించిన స్కీములు, 11 విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి సంబంధించిన స్కీములు వున్నాయి. ఈ రెండు రకాల స్కీములకు అమలు జరగడానికి కావలసిన ధనం 12197 లక్షలు అంటే దాదాపు 122 కోట్ల రూపాయలు కావలసి వుంటుందని అందజాలు చేసివున్నారు. అయితే ఇందులో చాలా స్కీములు యుద్ధానంతర పునర్నిర్మాణ కార్యక్రమాన్ని అమలుపరించి ప్రభుత్వం పూర్తిచేసి వుంది అన్నప్పటికీ ఈ 122కోట్లమొత్తంలో 40 కోట్లు ఇందు నిమిత్తంగా ఖర్చు అయినవాయి. మిగిలిన 80 కోట్ల రూపాయలను వచ్చే 5 ఏండ్లలోనే వ్యయపరచడం జరుగుతుంది. అయితే ఈ 5 ఏండ్లు లోపుగానే అంటే మరో రెండేండ్లలోనే ఈ స్కీములు చాలా భాగం పూర్తిఅయి, 10 లక్షల ఎకరాలకుపైగా కొత్తభూమి సాగులోకి వస్తుంది. ఇప్పటికంటే రెట్టింపు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది.

ఈ పంచవర్ష ప్రణాళికలో మద్రాసు రాష్ట్రానికి సంబంధించినంతవరకు పున్న అంశాలను అమలు జరపడానికి ప్రభుత్వం కమిషన్‌వారి సూచనలనే అనుసరించి దలచుకొన్నది. కాబట్టి అన్ని ప్రాంతాలకు ఉపాధియంగా వుండేలాగున కొన్ని సూచనలు చేశారు. ఆ సూచనలనుబట్టి తూచిగా డబ్బును సమకూర్చు కోవాలని ఈ ప్రభుత్వం ఆశిస్తున్నది.

(1) రాష్ట్రం ఆదాయంలో అభివృద్ధి పథకాల క్రింద వినియోగించడానికి లేకే మొత్తం— 80కోట్లు

(2) ప్రభుత్వం ఖర్చులో పారుపువల్ల మిగుల్చదలచుకొన్నది— 5కోట్లు

(3) డిపాజిట్ వ్యవహారాలలో లేకే మిగులు— 8కోట్లు

(4) అప్పులమూలంగా— 17కోట్లు

(5) నిల్వలలోంచి గ్రహించ దలచుకొన్నది— 27కోట్లు

(6) కేంద్ర సహాయం— 80కోట్లు

(7) అదనపు పన్నులద్వారా— 20కోట్లు

మొత్తం 187కోట్లు

అయితే ఇందులో కేంద్ర సహాయం విషయమై కొంచెం తేడాగా వుంది. కమిషన్‌వారు ఆ సహాయం 20 కోట్లకు పెంచి జరగవచ్చన్నారు. ఈ ప్రభుత్వం 80 కోట్లు ఇస్తుందని కలలనిండిగా ఊహించేస్తున్నది. ఎందుచేత నంటే, కేంద్రం సహాయం అంతకుమునుపు జరక్కపోతే పన్నులు ఎక్కువగా విధించవలసి వుంటుంది. పన్నులమూలంగా ఎట్లాగూ 20 కోట్లు తీయవలసి వుంటుంది. ఆదనం 10 కోట్లు కూడా కేంద్రం ఇస్తుంటేగదా రాష్ట్రంలో పన్నుల భారం మరీ ఎక్కువై పోతుంది. అసలు ఈ రాష్ట్రంలో పన్నుల భారాన్ని ఇప్పటికన్నా హెచ్చించే పాపకార్యం లేదు. అయినా పాలకుడు కోట్ల చొప్పున ఈ ఐదేండ్ల మీద 20 కోట్లదాకా ధనాన్ని పన్నుల మీద సమకూర్చు గల్గాలన్నది విశేషమై పోయింది. పన్నులమీద ఆదాయాన్ని ఎక్కువ ప్రోగుచేసే పాపకార్యం లేదు. కాబట్టి కేంద్రం చేసే సహాయంలో ఆ పది కోట్ల పెంపుదల సంభవం అవుతుందని ఆశిస్తున్నాం.

పోతే ఈ పథకంలో పేర్కొనబడిన వ్యవసాయ సంబంధి స్కీములు, రహదారి భూపాలద్రవ్యాలకు సంబంధించినవి, మరి కొన్ని విత్తనాలకు సంబంధించినవి చాలావరకు. ఇప్పటికే పూర్తిఅయి, స్వయంపోషకంగా గూడా పనిచేస్తున్నాయి. మరికొన్ని పథకం మధ్యలో పడ్డాయి. ఇందునిమిత్తం ప్రభుత్వం 16 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది. వాటి చెడువులు బాగుచేయడం, కొత్త చెరువులు త్రవ్వడం ఇందుకుఅయ్యే వ్యయం గూడా ఈ మొత్తంలోనే ఇమిడివుంది. అధికారాలోర్పత్తి కార్యక్రమంక్రింద ఖర్చుగూడా అమొత్తానికి తీసుకుంటున్నది. వైద్య సౌకర్యాలకు, ప్రజారోగ్యరక్షణకు 12 కోట్ల రూపాయలు అందజేయవలసి వుంది. ఇందులో 7 కోట్లు నీటి సరఫరా, మురికి నీటి పారుదల సౌకర్యాలకు వినియోగింపబడుతున్నది. 1½ కోట్లు మురికివాడల నిర్మూలనకు, మిగిలిందే అప్పగ్రుల అభివృద్ధికి, గుంటూరు, మధురా వైద్యకళాశాలల అభివృద్ధికి తిరుచిర సౌకర్యాలకు వినియోగింపబడుతుంది. విద్యకోసం 8 కోట్లు ఖర్చు అన్నారు. అందులో ఎక్కువ భాగం ప్రాథమిక విద్యాభివృద్ధికి ఖర్చు పెట్టబడుతుంది. ఇతర విషయాలకు అంచించిన మొత్తాలను ఎట్లా ఖర్చు పెట్టవలసివుందో, అందుకు సవివరంగా పథకాలు తయారు అవుతున్నాయి.

ప్లానింగు కమిషన్ పంచవర్ష ప్రణాళికను చూస్తే, అందులో మద్రాసు రాష్ట్రంపాలు ఎక్కువగా కన్పిస్తుంది. మద్రాసు రాష్ట్రం రాజాపు పథకాలను అమలు జరపడానికి అంచించిన మొత్తం ఎక్కువగావున్నట్లు కన్పిస్తుంది. అయితే, యీ అందజాలలో కేంద్రంవహిస్తున్న భారం పాలుకన్పించదు. బ్రహ్మాండంగా ప్రాజెక్టు, దామోదరలోయ ప్రాజెక్టు, హీరాకుడ్ ప్రాజెక్టు నీటి కోసం వచ్చే రేసంలోను కేంద్రం 176 కోట్లకు పైగా ఇచ్చింది వలసివుంది. ప్రాజెక్టులవల్ల పశ్చిమ బెంగాలు, పంజాబు, బీహారు, ఒరిస్సా రాష్ట్రాలు అనుభవాన్ని పొందుతాయి. ఈ ప్రాజెక్టులకు అయ్యే ఖర్చుల్లో ఆయా రాష్ట్రాలు వసూలుచేయవలసిన వాటాఎంతవుంటుందో, వాటిని, ఆయా రాష్ట్రాల విషయంలో అంచించబడిన ఖర్చులకు కలిపి మినహాయిస్తే గాని, వాటి పాలు పడిన భారంయొక్క అసలు విలువ తేలదు.

ఈపంచవర్ష ప్రణాళికయొక్క పర్యవసానంలో నీటిపారుదల పథకాలకు, విద్యుత్తుత్పాదక పథకాలకు, వ్యవసాయాభివృద్ధికి ఎక్కువ ప్రాముఖ్యం ఈయబడింది. అట్లాగే మన రాష్ట్రానికి వారు కేటాయించిన కాలంలో సూదా ఆ ప్రాముఖ్యం కన్పిస్తుంది. కమిషన్‌వారి అంచనాల ప్రకారం వ్యవసాయం, జనపనారల అభివృద్ధికి యీ రాష్ట్రంలో పంచవర్ష ప్రణాళికను అమలుపరించి 2190 లక్షలరు. ఖర్చు పెట్టవలసివుంది నీటి పారుదల ప్రాజెక్టులు, విద్యుదుత్పాదక ప్రాజెక్టులు, నీటిలోపం 8040 లక్షలు లెక్కకట్టారు. పరిశ్రమలలో మధ్యతరహా పరిశ్రమలు లక్ష 126.88 లక్షలు, ఇతర పరిశ్రమలకు 85.14 లక్షలు మొత్తం 212 లక్షలు అంచించారు. రోడ్లు, రవాణా సౌకర్యాలు, నీటికి 500 లక్షలు. సామాజిక సేవా కార్యాలకు 2759 లక్షలు, ఈ విధంగా మొత్తం ఈ ప్రణాళిక క్రింద మద్రాసురాష్ట్రం వినియోగించవలసిన ఖర్చు 18701 లక్షల దాకా వుంది.

ఇక ఈ కార్యక్రమాన్ని నిర్వహించవలసిన ఇంజనీరింగు వ్యవస్థను మద్రాసురాష్ట్రంలో పొందుపరచాలి గాం. ఈ వ్యవస్థలో కొంత మంది ఖండాంతర ఖ్యాతిగాంచి వుంది. యంత్రాలు, కరణాల సౌకర్యాలు అన్నీ పుష్కలంగా వున్నాయి. ఇందుకు కావలసిన కర్మాగారాలు సుస్థిరంగా పని చేస్తున్నాయి. పారిశ్రామిక నిపుణులకొరత ఏర్పడకుండా యీయోజనానికి ముందే జాగ్రత్తపడి పాలకు కొత్త ఇంజనీరింగు కాలేజీలను నెలకొల్పుకున్నాం. పాలిటెక్నిక్‌లు ఎన్నో పెట్టాము. వీటి అన్నింటిలోనూ తీయారైన విద్యార్థులు ఎంతోమంది ముందుకు వచ్చేవాళ్లు వున్నారు. వీటి అన్నింటికీ తోడుగా పనుకుంటారైన కంట్రాక్టర్లు, సరుకులు సరఫరాదారులు అయిన కాంట్రాక్టర్లకు వ్యవస్థలు ఎన్నో ముందుకు వస్తున్నాయి. వీరు పాలుకు 20 కోట్లకుపైగా పెట్టుబడుల పెట్టే స్థితిలో వున్నారు. ఇక విద్యుచ్ఛక్తి బాగా పుష్కలంగా లభించడంవల్ల ఈ పథకాలను అన్నిటిని నిర్వహించేందుకు అవసరమైన సిమెంటు రాష్ట్రంలోనే ఉత్పత్తి అవుతున్నది. ఇది అన్నీ ఆలోచించి, ఈ రాష్ట్రప్రభుత్వం తమ 15 సంవత్సరాల ప్రణాళికలో కొన్ని ముఖ్యమైన ప్రాజెక్టులనైనా, ఎట్లాగూ ఒక అనుకూలమైన ప్రణాళిక అంటూవుంది. కాబట్టి, అందులో కొన్నింటిని చేర్చవలసిందిగా కోరుతున్నది.

తంతి తపాలా శాఖ ఉద్యోగుల చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 20: అఖిల భారత పోస్టు బంట్రోతులు, లోయర్ గ్రేడు ఉద్యోగుల యూనియన్ ప్రతినిధులకు తంతి తపాలాశాఖ ప్రతినిధులకు మధ్య కొన్ని రోజులుగా ఇచ్చట సమాలోచనలు జరుగుతున్నాయి.

యూనియన్ తరపున దాని కార్యదర్శి శ్రీ వి. జి. దాల్వీ, అధ్యక్షుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ లున్నూ, తంతి తపాలాశాఖ తరపున డిప్యూటీ మంత్రి శ్రీ రాజబహదూర్, కార్యదర్శి శ్రీ ఎ. వి. పాయ్, డైరెక్టరు జనరల్ కృష్ణప్రసాద్ లు పాల్గొంటున్నారు.

సమాలోచనలు సుహృత్పూర్వకంగా జరుగుతున్నట్లు తెలుస్తున్నది. యూనియన్‌వారు ప్రాథమికంగా అందజేసిన కొన్ని కోరికలను పురస్కరించుకొని యీసమాలోచనలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

Finest FARM IMPLEMENTS IN THE World
MASSEY-HARRIS
TRACTORS and IMPLEMENTS
SOLE DISTRIBUTORS
RALLIS INDIA LIMITED
RALLI HOUSE, 320 LINGHI CHETTY St, MADRAS. 1.
కర్నూలు, గుంటూరు, కృష్ణా, తూర్పు, పశ్చిమ గోదావరిజిల్లాలకు పరిపంపిణీదారులు:
వీరపాముల సీతారామయ్య అండ్ కో.,
పాత్రుని రోడ్డు, విజయవాడ. Grams: "MAGNET"

ఈస్ట్రన్ షిపింగ్ కార్పొరేషన్ లిమిటెడ్
మేనేజింగ్ ఏజెంట్లు:
సింధియా స్టీం నేవిగేషన్ కంపెనీ లిమిటెడ్.
మద్రాసు-నాగపట్నంనుండి మలయాకు ప్రయాణము.
"యస్. యస్. జలగోపాల్"
ఇండియా, మలయా దేశాల మధ్య క్రమం తప్పకుండా ప్రయాణంచేయు పోక.
మద్రాసునుండి 8-9-51 నాగపట్నంనుండి 4-9-51 బయలుదేరును.
సింగపూరు, పినాంగుకు టిక్కెట్లు యివ్వబడును.
ఇందు 1, 2-వ తరగతులకును బర్తులు లేవు ప్రయాణీకులకును



VERIKOLD బాటిల్ కూలర్సు



4, 6, 8, 10, 12 బాటిల్ సైజులలోను సాదాగాను, కాంబినేషన్ టైపులలోను, కోకాలాండ్ యూనిట్లతో చేతుల్యాయ్యతో గాని విద్యుత్రైట్ పాలెట్సుతో గాని తయారు చేయబడినవి దొరకును.

REFRIGERATORS & HOME APPLIANCES LTD.,
Refrigeration Engineers & Water System Specialists,
1/27 GENERAL PATTERS ROAD, MADRAS 2
HAZ-19

Balson
(బాబ్సన్)
పర్టులు
బుష్ షర్టులు
పైజామాలు
ఇతర రెడీమేడ్ దుస్తులు.



వ్యాపారి భోగట్టాలకు చీఫ్ ఏజంట్లకు వ్రాయండి:
వి.పి. రామలింగం & సన్సు
2/422, మింటు స్ట్రీట్,
మదరాసు

ఏజంట్లు, డీలర్లు కావలెను.

విజయకమర్షియల్ బ్యాంక్ లి.
హెడ్ ఆఫీసు:— విజయవాడ
బ్రాంచీలు:- విజయవాడ, గవర్నరుపేట (విజయవాడ) నూజివీడు, మంగళగిరి, ఏలూరు, కోవ్వూరు, తణుకు, తెనాలి
సీజను డిపాజిట్లు
8 మాసములనుంచి 9 మాసములవరకు సీజనుడిపాజిట్లు రు 100/-లు లగాయతు అంగీకరింపబడును. సంవత్సరమునకు రు 100 కి రు 4-0-0 చొప్పున వడ్డీ యివ్వబడును. రు 10,000/-లకు అంతకు పై మొత్తములకు ప్రత్యేకవడ్డీ రేట్లు యివ్వబడును.
మ. సూర్యనారాయణ,
మేనేజింగ్ డైరెక్టర్.

సింధియా
మదరాసు — రంగూను రెగ్యులర్ సర్వీసు
ఎస్. ఎస్. "ఎంగ్లిస్టన్"
పైన తెల్పిన స్టీమరు ప్రయాణికులతోను సరకులతోను
29—8—51 తేదీ
మద్రాసునుంచి రంగూనుకు బయలుదేరనున్నది. ఇందు ఒకటి, రెండవ తరగతులలోను డెక్ తరగతిలోను కావలసినంత స్థలమున్నది. ప్రయాణము చేయదలచి, కావలసిన స్థలము కలిగియున్నవారు బుక్కింగులకు, ఇతర వివరములకు దిగువ తెల్పినవారికి వ్రాయగోరెదము లేదా వారిని చూడగోరెదము.
కె. పి. వి. షేక్ మహమ్మద్ రౌతర్ అండ్ కో.,
41, లింగి చెట్టి వీధి, మద్రాసు 1.
టెలిగ్రాం అడ్రసు :"JALANATH", మద్రాసు. టెలిఫోన్ నం. 4972.
డెక్ పాసెంజరు బ్రోకర్లు : ఓ. యస్. షాలిక్ తంబి మారిక్ & కో,
25, ఎర్రబాలు చెట్టి వీధి, జి. టి. మద్రాసు. ఫోన్ : 4728.

కీ॥ శే॥ రుక్మిణమ్మగారి సేవా ప్రశంస

రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం

మద్రాసు, ఆగస్టు 21: మద్రాసు అసెంబ్లీ సభ్యురాలుగా ప్రశంసనీయమైన సేవచేసిన శ్రీమతి ఆదంట రుక్మిణమ్మగారి మరణానికి సభవారు గాఢ సంతాపాన్ని వెల్లడిస్తున్నారనీ, వారి కుటుంబానికి తమ సానుభూతిని వెల్లడిస్తున్నారనీ మద్రాసు శాసనసభా నాయకులు బెజవాడ గోపాలరెడ్డిగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని మద్రాసు అసెంబ్లీవారు ఆమోదించారు. సభానాయకులు మాట్లాడుచూ రుక్మిణమ్మగారు భారతావనిలో ఉప్పు సత్యాగ్రహంలో కొయిలుకు వెళ్లిన ప్రథమ స్త్రీ అనీ, మంత్రిగా దేశీయ వైద్యాభ్యుదయానికి ఎంతో కృతితో పనిచేసిందనీ అన్నారు. ప్రసంగంలో శ్రీమతి రుక్మిణమ్మగారుగావించిన బహుముఖసేవను ప్రశంసిస్తూ మహమ్మద్ ఇస్మాయిల్ హమీద్ ఖాన్, శేషం అమీరుద్దీన్, స్పీకరుగారలు ప్రస్తుతించారు. సభ్యులు నిలబడి ఉండగా తీర్మానం ఆమోదింపబడింది.

కీ॥ శే॥ నాచియప్ప గౌండర్‌గారు

పెంటపాటి ఓమలూరు నియోజకవర్గం నుంచి సభ్యులైన కె. ఎ. నాచియప్ప గౌండర్ గారు పదినిముషాల క్రితం మాంటుబోడ్డు గవర్నమెంటు హాస్పటల్‌లో మరణించారని వార్తవచ్చిందని స్పీకరు ప్రకటించారు. శాసనసభా నాయకులు ఈ అకస్మాత్ వార్తకు తమ విచారాన్ని వెల్లడిస్తూ సభవారి సంతాపాన్ని తెలుపుతూ వారి కుటుంబానికి సానుభూతి తీర్మానాన్ని ప్రతిపాదించారు. వారు నిన్న సభకు వచ్చారనీ, వారి ప్రక్క నే తాము కూర్చున్నామనీ, అయితే కొన్నాళ్లుగా వారు తీవ్ర రోగంతో బాధపడుతూ ఇవాళ పెద్దరుకక్కుకు వచ్చిపోయారనీ అన్నారు. శాసనసభా సభ్యునిగా, ప్రజా సేవకునిగా గౌండర్ గారుచేసిన సేవను ఇస్మాయిల్ సాహెబ్, హమీద్ ఖాన్, టి. ఎ. పట్టాభిరామన్, స్పీకరుగారలు ప్రశంసించారు. సభ్యులు నిలబడిఉండగా సంతాపతీర్మానం ఆమోదింపబడింది. కీర్తిశేషుల జ్ఞాపకార్థంగా సభ రేపటి వరకూ వాయిదా వేస్తున్నామని స్పీకరు ప్రకటించారు.

అసెంబ్లీలో ప్రత్యేకవర్గం

మద్రాసు అసెంబ్లీలో ప్రకాశం, కరంత్, విశ్వనాథం ప్రభృతులు 14 మంది పేరుగా కూర్చోవడానికి, కొన్నిలలో పల్లురు పేర కూర్చోవడానికి ఏర్పాట్లు చేయవలసిందిగా శాసనసభ, చట్టసభ అధ్యక్షులను కోరారు. అసెంబ్లీ సభ్యునిగా తెన్నేటి విశ్వనాథంగారు సోమవారం ప్రమాణం తీసుకున్నారు.

లెజిస్లేటివు కవున్సిల్ సమావేశం

మదరాసు, ఆగస్టు 20: లెజిస్లేటివు కవున్సిల్ నేటి మధ్యాహ్నం శ్రీ ఆర్. వి. రామకృష్ణం రాజారావు అధ్యక్షతన సమావేశమై శ్రీ పి. ఆర్. కె. శర్మ, శ్రీదుక్కిలి లక్ష్మీపతి శ్రీ కె. నాచియప్ప గౌండర్ మరణమునకు సంతాపించి సానుభూతి తీర్మానం చేశారు. సభానాయకుడు డా॥ రాజన్ సానుభూతి తీర్మానాలను ప్రతిపాదించారు. జనాబ్ ఘరూకీ సాహెబ్, ఆర్. సూర్యనారాయణరావు, శ్రీమాన్ హెన్స్‌మన్, కె. టి, యం. అహమ్మద్ ఇబ్రహీం, ఆదిత్యన్ గార్లు కీ॥ శే॥ పేరలను ప్రశంసించారు. అంతట అధ్యక్షులు కీ॥ శే॥ వెడ గారవ సూచకముగా సభను బుధవారం 12 గం॥ ల వరకు వాయిదా వేసినట్లు ప్రకటించారు.

శాసనసభ్యుడు నాచియప్ప గౌండర్ మృతి

మద్రాసు, ఆగస్టు 21. క్షయ వ్యాధితో బాధపడుతున్న మద్రాసు శాసనసభ్యుడు (అసెంబ్లీ) నాచియప్ప గౌండర్ గారు నేటిఉదయం 10 గం॥ కు మద్రాసు ప్రభుత్వ భవనంలో మరణించారు. వీరు మిన్న శాసనసభల సంయుక్త సమావేశానికి హాజరైనారు వీరి శవాన్ని పేలంకు తీసుకొని వెళ్లారు.

స్కూల్ ఫైనల్‌లో తిరిగి డిటెన్షన్ పద్ధతి?

ప్రభుత్వాలోచన: విద్యా సలహాసంఘ నిర్ణయాలు

మద్రాసు, ఆగస్టు 20: చెన్నరాష్ట్ర విద్యా సలహాసంఘ సమావేశం సోమవారం సాయంత్రం మంత్రి మాధవ మీనన్ గారి అధ్యక్షతన సమావేశమై పరీక్ష తప్పిన ఎస్. ఎస్. ఎల్. సీ విద్యార్థులకు ఉపాధ్యాయవర్గం ప్రయివేటు క్లాసులు పెట్టడానికి అనుమతిస్తూ తీర్మానించింది. తర్వాత ఫారంలోకి విద్యార్థులను చేర్చుకోవడానికి జిల్లా విద్యాశాఖాధికారి అధ్యక్షుడుగా ఒక ఉపసంఘం జిల్లాల్లో నియమించాలనీ, 1958 నుంచి సెకండరీ ఫారంలోకి ప్రవేశాలకు గూడా అల్లాంటి సంఘంవారే నిర్ణయాలు చెయ్యాలనీ తీర్మానించారు. డిటెన్షను పద్ధతి మళ్ళీ పాఠశాలల్లో ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం వారు ఆలోచిస్తున్నారు.

'అంగుళం మేరకూడా పాకిస్థాన్ చేజిక్కదు'

ఇండియాపై కరాచీ దురాక్రమణకు దిగితే జాతి ఏకమై ప్రతిఘటిస్తుందని మున్షీ హెచ్చరిక

షిల్లాంగ్, ఆగస్టు 20 ఇవ్వాళ సాయంత్రం ఇచ్చట జరిగిన బ్రహ్మాండమైన ఒక బహిరంగసభలో ఉపన్యసిస్తూ పాకిస్తాన్ ఇండియామీద 'దాడి జరిపితే, భారతదేశం ఆదండయాత్రను ఒక్కమనిషిగా ఎదుర్కొనడాన్ని చూడగలదని, భారతదేశంలో ఒక్క అంగుళంగూడా పాకిస్తాన్ పాదాక్రాంతం అయ్యే సందర్భం ఎప్పుడూ కల్గదని కేంద్ర ఆహార మంత్రి శ్రీ కె. ఎం. మున్షీ ఉద్ఘోషించారు.

అయితే జరిగిన పతనంలోజలనుంచి పాకిస్తాన్ యుద్ధవ్యవసరం కొంతవరకు కన్పిస్తున్నాయి. కాలక్రమేణా ఈ సిచ్చి తగ్గిపోతుందనే మనం ఆశిద్దాం అని ఆయన అన్నారు.

ఏమైనా మనం ఎంతమాత్రం అప్రమత్తులమై వుండేందుకు వీలులేదని శ్రీ మున్షీ హెచ్చరించారు. కష్టపడి మనం స్వాతంత్ర్యాన్ని పరిపాలించుకున్నాం. దాన్ని సంరక్షించుకొని, అభివృద్ధిని కుదటపరచుకోవడం మన అందరివిధి అయివుంది. ఎవరు ఈ అభివృద్ధిని భంగించి దురాక్రమణకు ఒడిగట్టినా, వారిని ఎదుర్కొని ప్రాణాలపణంగా మనం ఈ స్వాతంత్ర్యాన్ని రక్షించుకోవాలి అని ఆయన స్పష్టంచేశారు.

పాకిస్తాన్‌తో వుండుకున్న అన్ని తగాదాలను పరిష్కరించుకోడానికి ఇండియా ఎన్నో ప్రయత్నాలుచేసింది. ఈ ప్రయత్నాలు అన్నీగూడా పాకిస్తాన్ ప్రదర్శిస్తున్న విడసభావం కారణంగా విఫలం అయిపోతూ వచ్చాయి. దీనికితోడు ఈమధ్య అల్లర్ల యుద్ధాన్నాదంగూడా తలెత్తింది. ఎన్నిటి సైనా సహించవచ్చు గాని, ఇటువంటి ఉన్మాదాన్ని సహించటం కష్టం. పాకిస్తాన్‌తో యుద్ధానికి దిగాలన్న బుద్ధి ఇండియాకు ఎన్నడూ లేదు. ఎన్ని విధాల సాధ్యం అయితే, అన్ని విధాలా పాకిస్తాన్‌తో శాంతంగా వ్యవహరించాలనే మనం ప్రయత్నించాం. అయితే ఈ ప్రయత్నాల వన్నింటిని పాకిస్తాన్ తన దుర్మార్గపూరితమైన చెయిదములతో భంగిస్తూ వచ్చింది. ఈ విషయం ఎట్లా అన్నా కొనసాగనీయండి, ఇందులో విజయంమాత్రం ఇండియాకే లభిస్తుంది.

ఈ మధ్య 15 మంది ముస్లిం పెద్దలు చేసిన ప్రకటనను గూర్చి శ్రీ మున్షీ తన హర్షాన్ని వెల్లడించారు. ఒకళ్లను మతాంతరులను చెయ్యాలని భావం హిందువులకు ఎన్నడూ లేదు. అల్పసంఖ్యాకులను రక్షించడం అన్నది ఈ జాతియొక్క విధ్యుక్త ధర్మం. అయితే ఈ దేశంలో ఇంకా కొంతమంది పాకిస్తాన్‌మీద మమకారం పెంచుకుని వున్నట్లయితే, అమమకారం జాతి, దేశం పట్ల పీనుగాలేనను గూడా అతిక్రమించిపోయేటంతగా వారిలో రాజుకున్నట్లయితే, అట్టి వారికి ఇచ్చట స్థానంలేదు. వారు హాయిగా పాకిస్తాన్‌కుపోయి వుండవచ్చు.

దేశంలో సంకుచితబుద్ధి పెరిగింది. దాన్ని హరికార్చాలి. దేశాన్ని బలిష్ఠంచెయ్యాలి. కాంగ్రెస్‌లో అంతఃకలహాలు పుట్టినంతమాత్రంచేత, సంస్థ నాశనమైపోతుందని, పోనిస్తామని అనుకోకండి. కాంగ్రెస్‌కు అట్టి స్థితి ఎన్నడూ పట్టదు. కాలక్రమంలో అది శక్తివంతమైన, సుస్థిరపరిశీలితమైన, పక్రమ సుశిక్షణా విహితమైనసంస్థగా ఈసంకటాల్లోంచి బాహిరిల్లి తీరుతుంది. కాంగ్రెస్‌లో జీవశక్తి వుంది. అది ఎన్నడూ తిరుగుపోదు దేశంవిశ్వతనుకాపాడాలన్నా, దేశాన్ని సంయోజితంచెయ్యాలన్నా, దేశంయొక్క ఆర్థిక సుస్థితిని పరిరక్షించాలన్నా, కాంగ్రెస్‌తప్ప మరి ఏ పార్టీయున్నూ, అందుకు సమర్థాలు కావు.

భారతదేశ తూర్పు సరిహద్దుల రక్షణ

శ్రీ ప్రకాశ్ హెచ్చరిక

లక్నో, ఆగస్టు 20 టిబెట్టు, బర్మా, పాకిస్తాన్ ఈమూడు దేశాల సరిహద్దులతోను సంపర్కంవున్న భారత ఈశాన్యప్రాంత రాష్ట్రం అస్సాం విషయంలో భారతప్రభుత్వం ఔదాసీన్యంఅంటూ వహించడం అసాధ్యం అని కేంద్ర శాస్త్రపరిశోధనల మంత్రి శ్రీ ప్రకాశ్ నేడు లక్నో విశ్వవిద్యాలయంలో "మన ఈశాన్యసరిహద్దులు-అస్సాం" అన్న విషయాన్ని గూర్చి ఉపన్యసిస్తూ ఉద్ఘోషించారు.

అస్సాంరాష్ట్రం తాలూకు సమస్యలు కొన్ని భారతప్రభుత్వాన్ని వేధించేవిగా వున్నాయని, అట్టి వాటిల్లో కొండజాతుల సమస్య ఒకటని ఆయన అన్నారు. ఈ కొండజాతుల్లో కొంతమంది స్వయంపత్తాకాధికారం కావాలంటున్నారు. ఎన్నికలలో పాల్గొనడానికి నిరాకరిస్తున్నారు. ఇది భారతప్రభుత్వానికి కొంత మనస్తాపాన్ని కల్గిస్తున్నది అని ఆయన వివరించారు.

పోలీసు కానిస్టేబిల్‌కు ఉరిశిక్ష

శ్రీ హత్యనేరంలో విశాఖజిల్లా సెషన్సుజడ్జీ తీర్పు

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్టణం, ఆగస్టు 19: 'లోనాడి' హత్యాభియోగంలో, పలపతిరావు పట్నాయక్ అనే మాజీ పోలీసు కానిస్టేబిల్‌కు ఉరిశిక్ష విధిస్తూ, విశాఖజిల్లా, సెషన్సుజడ్జి కె. వి. యల్. నరసింహంగారు గత గురువారంనాడు తీర్పు చెప్పారు. ఈ హత్యకు ప్రేరేపకులని నేరం మోపబడిన యం. అప్పారాయణ, సి. హెచ్. సిమ్మన్నలను జడ్జీగారు విడుదలచేశారు.

ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. ఎల్. నరసింహరావు, నిందితుల తరపున జగన్నాథరాజు, ఎస్. వెంకటరావుగారలు వాదించారు.

క్రీడారంగం

మద్రాసు స్టేట్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్పు

మద్రాసు, ఆగస్టు 21: మద్రాసు స్టేటు టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్పు పోటీలయందు నిన్న సాయంకాలం జరిగిన ఆటల ఫలితాలిట్లున్నాయి: బాయిల్ బాల్ బందు లయోలాకాలేజి; స్టాన్లీ మెడికల్ కాలేజిని; పచ్చయప్ప కాలేజి ప్రెసిడెన్సీ కాలేజిని ఓడించినాయి వాలీబాల్ యందుపచ్చయప్ప కాలేజి; ప్రెసిడెన్సీ కాలేజిని; పాలిటెక్నిక్ కాలేజి, ఆర్ట్సు కాలేజిని ఓడించినాయి. టెన్నిస్‌యందు ఇంజనీరింగు కాలేజి ప్రెసిడెన్సీ కాలేజిని 3-1 ఆటలతో ఓడించింది.

ఐ. ఎఫ్. ఎ. షీల్డు ఫుట్‌బాల్

కలకత్తా, ఆగస్టు 20: ఐ. ఎఫ్. ఎ. షీల్డు ఫుట్‌బాల్‌టూర్నమెంటులందు నేడు స్పోర్టింగ్ యూనియన్ జట్టు, మూర్షిదాబాద్ జిల్లా స్పోర్ట్సు సంఘం జట్టును; కాలీఘాట్ జట్టు, కెంపెడ్యూర్ జట్టును; మహాశక్తి ఫుట్‌బాల్ సంఘంజట్టు, కిదర్‌పూర్ జట్టును ఓడించినాయి.

పశ్చిమ గోదావరి జిల్లా
తాడేపల్లిగూడెంలో ప్రశస్తమైన
పాటి నివేశస్థలం అమ్మకము.

స్థలం: తాడేపల్లిగూడెం స్టేషనుకు ఎదురుగా ఏలూరు కాల్వ ఆవతల గట్టున ఏలూరు రోడ్డువకు అంటి ఫుట్ బిల్డింగ్ ప్రక్క యున్నది. R. S. నెం. 18/1 లో 69¾ చక్కని గల ప్లాటు.
కలయువారు ఈ దిగువ చిరునామా గల వారితో వ్యవహరించవలెను.
క్రొవ్విడి సువర్ణపతిగారు,
ప్లాంటు బండరు, పరిపెల్ల.
గణపవరం పోస్టు. (ప. గో. జిల్లా)

కావలెను

ఆయిల్ మిల్ మెషినరి
అమర్చుటలోను మెయింటెనెన్సులోను భాగ అనుభవము అర్హత కలిగిన మెకానికల్ యింజనీరు కావలెను. వివరములకు: పాలా అండ్ కో, 171, చాబల్ రోడ్డు, హైదరాబాదు, దక్కన్.

దేవుని కోపమునుండి తప్పించు
కొనుటకు ఏలాగు వీలున్నదో ప్రభువైన క్రీస్తుని పూర్ణహృదయముతో నమ్ముట. ఆయనే మనమీద నున్న కోపము ధరించుకొన్నాడు. ఇది నమ్ముట ఏమి లాభము? దేవునితో సమాధానము, తీర్పు దినము విమయమైధయము లేదు. దేవుడు హృదయముతో ప్రేమను పోయుట.
The "Roses" Kotagiri(Nilgiris)

వేలం నోటీసు

ఇందుమూలమున తెలియపరచునదేమనగా తాడేపల్లిగూడెం పెటిల్ మెంటులో (బెజవాడపద్దయున్న తాడేపల్లిపద్ద) యున్న వారింజతోట 1951 సంవత్సరములో తి 27-8-51 తారీఖున కట్టులకుయిచ్చుటకుగాను తీర్మానించడమైనది. ఆతోటలోని చెట్ల వివరములు యీ దిగువ పుదహరించబడినవి. ఆతోటను పెటిల్ మెంటు ఆఫీసుపద్ద గుంటూరుజిల్లా పోలీసు సూపరింటెండెంటు దొరవారు చేలము జరుపుదురు
(1) వారింజచెట్లు 54 (2) జామచెట్టు 2
(3) కూమిడిచెట్లు 4 (4) మునగచెట్టు 1
(5) కర్వేపాకుచెట్లు 1 (6) చింతచెట్లు 6
(7) తాటిచెట్లు 48 (8) తాటిబొందలు 106
(9) పంపుడుచెట్లు 4.
కట్టులకు తీసికొనువారందరు ఆతోటకుహాజరై పాట పెట్టవలయును పాట దారులు చేలమునకు ముందుగ 100-0-0 (నూరు రూపాయలు) డిపాజిట్ కట్టవలయును. పాటలో గెలుపొందనివారికి డిపాజిట్ తిరుగ వాపసు చేయబడును.
(Sd) కె. దామోదరకృష్ణారావు,
జిల్లాపోలీసు సూపరింటెండెంటు
గుంటూరు.

ప్రకటన

ప్రేమెంట్లకు, డిజైన్లకు, ట్రేడ్ మార్కులకు, రిజిస్ట్రేషన్ వగైరాలకు మమ్ము సంప్రదించండి.
THE ACME TRADING Co.,
Chandni Chowk, Opp Central Bank, Delhi-6

మలేరియా
మా బిడ్డను ఒకటోవు
ఊపేసింది!

తుదకు దానికి
'పాలుడ్రిన్'
శరణ్యమైనది

అసలు మా బిడ్డను మేము మాను ఇంటికి తీసుకువెళ్లక పోతనే బాగుండెదనిపించింది. బాధకి మరల చేర పలసిన రోజునే, అది మలేరియా మూలంగా మంచం పట్టింది. కొద్దివారాలలోనే సిరనపడి, తడపలాగ అయిపోయింది. జ్వరతీవ్రత కానిని తుదిపేసింది. ఎవ్వరూ దానిని అపలేకపోయారు. తరవాత, ఒక మిత్రుని సలహాపై బిడ్డకు రోజూ ఒక 'పాలుడ్రిన్' బిళ్లను ఇస్తూవచ్చాము. మూడు నాలుగు రోజుల లోపుగే జ్వరం మాయమైనది. అప్పటినుంచి మేమందరమూ ప్రతి ఆదివారం భోజనానంతరం ఒకొక్క 'పాలుడ్రిన్' బిళ్లను మేమిస్తున్నాము. మళ్లా మాకుటుంబంలో ఎవ్వరికీ మలేరియా పోకలేదు.

ICI పాలుడ్రిన్
ట్రేడ్ మార్కు
మలేరియా నివారణకు దివ్యౌషధం
• ఆంగ్లో బిళ్ల
ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్
IX-P 1417

గుంటూరు మునిసిపల్ టెండరు నోటీసు

ఈ దిగువ నుదహరించబడిన 12 రోడ్లు పనులకు 29-8-51 తేది సాయంత్రము 4 గంటలవరకు సీలుచేసిన టెండర్లు మునిసిపల్ కమీషనరుగారిచే వారి ఆఫీసులో పుచ్చుకొనబడి ఆ రోజునే సాయంత్రము 4-30 గంటలు మొదలు కొని హాజరయిన టెండరర్ల సమక్షమున ఆ రోజునే, ఆరోజున తెలుపబడు దరిమిలా దినములయందును తెరవబడును.

ఇతర విషయములు మునిసిపల్ ఇంజనీరుగారి ఆఫీసులో 11 గంటల నుంచి సాయంత్రము 5 గంటలవరకు విచారించిన బడుగలరు. టెండరు ఫారములు రుసుము మునిసిపల్ ట్రెజరీలో కట్టి ఆ చలానా మునిసిపల్ ఇంజనీరుగారికి పంపి టెండర్ ఫారములను పొందవచ్చును.

గుంటూరు.
14-8-51.

(సం) యస్. లంకన్న,
కమీషనరు, 17-8-51.

పని పేరు		కంటెంజెన్సీలు & యల్.యస్.బిటుమ్సులు పోను ఎస్టిమేటు మొత్తము	టెండరు డిపాజిటు	టెండరు మొత్తము	టెండరు ఫారము ఖరీదు
(1) పెక్షన్ 1	గ్రూపు 1 లోని 11 పనులకు	18707/-	840/-	8/-	
(2) ,,	గ్రూపు 2 లోని 9 పనులకు	17384/-	440/-	8/-	
(3) ,,	గ్రూపు 3 లోని 5 పనులకు	13843/-	850/-	8/-	
(4) ,,	గ్రూపు 4 లోని 8 పనులకు	18668/-	470/-	8/-	
(5) పెక్షన్ 2	గ్రూపు 5 లోని 11 పనులకు	14257/-	860/-	8/-	
(6) ,,	గ్రూపు 6 లోని 5 పనులకు	15196/-	880/-	8/-	
(7) ,,	గ్రూపు 7 లోని 9 పనులకు	17477/-	440/-	8/-	
(8) ,,	గ్రూపు 8 లోని 9 పనులకు	17764/-	450/-	8/-	
(9) పెక్షన్ 3	గ్రూపు 9 లోని 11 పనులకు	16062/-	400/-	8/-	
(10) ,,	గ్రూపు 10 లోని 10 పనులకు	15101/-	400/-	8/-	
(11) ,,	గ్రూపు 11 లోని 9 పనులకు	12780/-	820/-	8/-	
(12) పెక్షన్ 4	గ్రూపు 12 లోని 6 పనులకు	15361/-	880/-	8/-	

నోటు :- ఎగ్రిమెంటు యిచ్చే ముందు పైటెండరు డిపాజిటు మొత్తమునకు తగ్గకుండేగను, మొత్తమీద 10% వరకు కోరినచో, సెక్యూరిటీ డిపాజిట్ గూడ కట్టవలెను.

కె. టి. కృష్ణమూర్తి ఆచ్చారి యొక్క
మేల్ మాయిల్ మందు
ప్రపంచములో ప్రఖ్యాతిగాంచిన మేహ కుష్ఠరోగ నివారిణి. భయంకరమైన మేహవ్యాధివల్ల కష్టపడువార్లకు పునర్ జన్మమిచ్చు అద్భుత సంజీవి.
మేహ రోగ నివారణ నూనె, లేహ్యము.
నల్లమేహ, యెఱ్ఱమేహ, పొడలు, మేహరణములు, తిమిర్లు, మదమార్యము, కుష్ఠములు, పిత్తకారికము, మూత్రకృచ్ఛ్రములు, వాతము, గుల్మము, తెలుపు, ఉష్ణం, గ్రంధి, కాళ్లచేతులు మంటలు, రక్తహీనం, గజ్జి, దురద, వీర్యనష్టం, మూలవ్యాధి, మలబద్ధకము మొదలైన అన్ని విధ దుర్వీధి వ్యాధులను అతి సులభముగా పోగొట్టును.
నేటికీ డాక్టర్. కె. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు,
5/22 మేల్ మాయిల్ P. O., N. A. (Via) KATPADI.

గోపాలం: (వస్త్ర ప్రయాణికునితో) ఎందుచేత మీరు ప్రతి స్టేషనులోను "టి" త్రాగుతుంటారు.

ప్రయాణికుడు: మీరందరు ప్రయాణమునేత అలసిపోతుంటారు. కాని నేను....టి త్రాగి ఉల్లాసముగా యుంటాను. అలసటను పోగొట్టుతుంది. అదుగో! టి అరుగుతున్నవారిని చూడండి. వారికి టి వల్ల కలిగే లాభాలు తెలుసును మీరు ఒక కప్పు తీసుకొని చూడండి.

ఏమిటి! ఈ "టి"! అది ఖర్చు తక్కువగు దేశీయ పానీయము. అది అలసటను పోగొట్టును. సులభముగా తయారు చేయవచ్చును. అన్ని చోట్లా దొరకును. ఒక కప్పు త్రాగితే దాని విలువ మీకే తెలుస్తుంది.

టి

సెంట్రల్ "టి" బోర్డువారివల్ల ప్రచురింపబడినది.

Edited, Printed & Published by S Sambhu Prasad, at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madras.